ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

NO SMOKING ALCOHOL
SAY NO TO DRUGS

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 67 శుక్రవారం 20 - 02 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in VOLUME : 01 Issue : 67 Friday 20 - 02 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## స్వదేశంలో ట్రంప్ పట్ల తీవ్ర వ్యతిరేకత

- తాజా సర్వే వెల్లడి
- ఏడాది తిరిగేసరికే పాతాళానికి పడిపోయిన ప్రజాదరణ
- వలస వ్యతిరేక విధానాలపై ప్రజల్లో ఆగ్రహం
- ప్రతీకార సుంకాలపై స్వదేశంలోనూ తీవ్ర విమర్శలు
- 53% మంది ఆయనను 'విఫల అధ్యక్షుడు' గా ముద్ర




2 లో

## నకిలీ మానవ హక్కుల సంఘాలపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఉక్కుపాదం

- రాష్ట్రాలకు ఆదేశాలు
- ఎన్‌హెచ్‌ఆర్‌సీ పేరుతో పుట్టుకొస్తున్న నకిలీ సంస్థలపై కమిషన్ ఆగ్రహం
- వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశం
- రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ
- ఢిల్లీలో రిజిస్టర్ అయిన ఓ నకిలీ సంస్థపై ప్రత్యేకంగా దృష్టి

National Human Rights Commission

2 లో

## ఈ నెల 26 నుంచి తెలంగాణ
# అసెంబ్లీ సమావేశాలు

- 28న బడ్జెట్!
- ఈ నెల 23న కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం
- ఈనెల 26 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉండే అవకాశం
- 10-15 రోజులు బడ్జెట్ సమావేశాలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం
- మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం
- ఇప్పటికే మంత్రి మల్లు శాఖల వారీగా ప్రతిపాదనలను స్వీకరించారు
- ఈసారి బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత, మాజీ సీఎం కేసీఆర్ వస్తారా? లేదా అనే ప్రశ్నలు కూడా ఉత్పన్నమవుతున్నాయి



**వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 19 :** ఈ నెల 26 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల విశ్వసనీయ సమాచారం. దానిపై ఈనెల 23న జరగబోయే కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 28న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాలు దాదాపు 10 నుంచి 15 రోజులు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈసారి బడ్జెట్ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయం మరింత ఆసక్తిగా ఉండనుంది. ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని చూస్తున్నాయి. 6 గ్యారెంటీల అమలు 13 అంశాల హామీలపై - మిగతా 2 లో

# మంచి ఫలితాలు సాధించారు

- రేవంత్ రెడ్డి సహా తెలంగాణ నేతలకు ఖర్గే, రాహుల్ గాంధీ ప్రశంసలు
- ఢిల్లీలోని ఖర్గే నివాసంలో సమావేశమైన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు
- భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు తెలిపిన ఖర్గే
- సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటన



**వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 19 :** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారంటూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, తెలంగాణ కాంగ్రెస్ నాయకులను అభినందించారు. ఢిల్లీలోని ఖర్గే నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, మల్లు భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, - మిగతా 2 లో

## కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు

- ఎక్కడి నుంచి పోటీ చేస్తానంటే
- కవిత కీలక ప్రకటన
- మే నెల మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తానని వెల్లడి
- పార్టీ పేరులో 'తెలంగాణ' ఉంటుందని స్పష్టీకరణ
- సిద్దిపేట లేదా బోధన్ నుంచి పోటీ చేస్తానని కవిత వెల్లడి



2 లో

## ఇది బాబు భజన.. అన్నీ తప్పుడు లెక్కలే

- ఏపీ బడ్జెట్‌పై జగన్ విమర్శలు
- ఏపీ బడ్జెట్ అబద్ధాలు, తప్పుడు లెక్కలమయం అని జగన్ విమర్శ
- సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని ప్రభుత్వంపై ఆరోపణ



2 లో

## ఆర్ఎన్ఐ/పిఆర్జిఐ గుర్తింపు ఆధారంగా కార్డుల మంజూరు కోరిన టియూడబ్ల్యూజే



- ఎంప్యానల్ ప్రమాణంపై అభ్యంతరం వ్యక్తం చేసిన రాష్ట్ర కమిటీ
- స్పెషల్ కమిషనర్ ప్రియాంక ఐఏఎస్, డిప్యూటీ డైరెక్టర్ జగన్‌ను కలిసిన ప్రతినిధులు
- రాష్ట్ర స్థాయిలో 2, జిల్లా స్థాయిలో 3 అక్రిడేషన్‌లు కేటాయించాలని డిమాండ్
- చిన్న పత్రికలకు సమాన అవకాశాలపై దృష్టి
- చిన్న పత్రికల అక్రిడెషన్ మా లక్ష్యం - టియూడబ్ల్యూజే

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (వార్త సంధ్య) :** రాష్ట్రంలో కొనసాగుతున్న అక్రిడెషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో చిన్న, మధ్య తరహా పత్రికలకు సమాన అవకాశాలు కల్పించాలని తెలంగాణ యునైటెడ్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియూడబ్ల్యూజే) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఆర్ఎన్ఐ/పిఆర్జిఐ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన పత్రికల ఎడిటర్లు, రిపోర్టర్లకు అక్రిడెషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ ఐ & పిఆర్ శాఖ అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక ఐఏఎస్, డిప్యూటీ డైరెక్టర్ జగన్‌ను టియూడబ్ల్యూజే రాష్ట్ర నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి అక్రిడెషన్ విధానంపై పలు అంశాలను వివరించింది. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నం.252లో "ఎంప్యానల్" అనే ప్రమాణం ప్రస్తావించకపోయినా, అక్రిడెషన్ అప్లికేషన్ పోర్టల్‌లో ఎంప్యానెల్‌లో ఉన్న పత్రికలకు మాత్రమే అవకాశం కల్పించడం చిన్న పత్రికలకు అన్యాయంగా మారుతోందని ప్రతినిధులు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఆర్ఎన్ఐ/పిఆర్జిఐ రిజిస్ట్రేషన్ పత్రాల ఆధారంగా అక్రిడెషన్‌లను మంజూరు చేయాలని, రాష్ట్ర స్థాయిలో కనీసం రెండు, జిల్లా స్థాయిలో కనీసం మూడు అక్రిడెషన్‌లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒక పత్రిక నిర్వహణకు కనీసం ఐదుగురు సభ్యులు అవసరమని, ఆ వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకుని అక్రిడెషన్ కార్డుల మంజూరు జరగాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్న పత్రికల పాత్రను గుర్తిస్తూ జర్నలిజం స్వేచ్ఛను పరిరక్షించే విధంగా విధానాలు ఉండాలని టియూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. జర్నలిజం రంగంలో సమాన అవకాశాలు కల్పించడం ద్వారా ప్రజలకు - మిగతా 5 లో

## ఒక్క ఓటు
# వంద లాభాలు

- 'వైఎస్సార్సీపీ నెవర్ ఎగైన్-కూటమి వన్స్ ఎగైన్'
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
- అధికారమనేది మాకు ఒక సాధనం మాత్రమే, ప్రజలకు మంచి జరగాలన్నదే మా లక్ష్యమన్న మంత్రి పయ్యావుల
- 2026-27 బడ్జెట్ పై మూడు రోజుల పాటు జరిగిన చర్చకు చివరగా పయ్యావుల కేశవ్ సమాధానం
- గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగింది
- అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు
- దాదాపు 2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు
- చంద్రబాబు చొరవతో రాయలసీమ ఉత్పత్తులకు అరకు తరహాలో అంతర్జాతీయ బ్రాండింగ్
- పోలవరానికి రూ.15 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ.11 వేల కోట్లు, విశాఖకు గూగుల్ డేటా సెంటర్, విశాఖకు రైల్వే జోన్ సాధించామని మంత్రి పయ్యావుల



**వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 19 :** 'వైఎస్సార్సీపీ నెవ్వర్ ఎగైన్, కూటమి వన్స్ ఎగైన్' అంటూ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ 2026-27 బడ్జెట్‌పై చర్చకు సమాధానంగా అసెంబ్లీలో ప్రసంగించారు. 'ఒక్క ఓటు - వంద లాభాలు' అంటూ కూటమి ప్రభుత్వం చేసిన పనులను తన సమాధానంలో ప్రస్తావించారు. రాయలసీమ పై ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న చొరవతో పరిశ్రమల్లోనే కాకుండా పొలాల్లో కూడా పెట్టుబడులు పెడుతున్నారని వివరించారు. వైఎస్సార్సీపీ నాయకులను నయా నాజీలతో పోలుస్తూ ఆ తరహాలోనే గత పాలకులు రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి వైఎస్సార్సీపీ హానికరం అనే ప్రమాదకర హెచ్చరిక నిరంతరం ఇస్తూనే ఉండాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై మూడు రోజుల పాటు జరిగిన చర్చకు చివరగా పయ్యావుల కేశవ్ తన సమాధానం ఇచ్చారు. ఇజ్రాయెల్ దేశస్థుల తరహాలో ప్రజలు కూడా మన రాష్ట్రం అనే భావనను పెంపొందించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు. అధిక - మిగతా 2 లో

# సంపాదకీయం

## వందేమాతరం నిర్బంధం



'వందేమాతరం'లోని ఆరు చరణాలను ఆలపించడాన్ని నిర్బంధం చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమైనవి. మన రాజ్యాంగ నిర్మాతలు, జాతి పెద్దల నిర్ణయానికి భిన్నంగా ఈ ఉత్తర్వులు జారీ చేయడం వారిని అగౌరవపరచడమే. రాజ్యాంగ నిర్మాతల ఆశయాల సాధనకు కృషి చేయవలసిందిపోయి, వారి సమిష్టి అభిప్రాయానికి తిలోదకాలివ్వడం గర్హనీయం.వందేమాతరం గేయంలోని మిగతా చరణాలలో మతపరమైన అంశాలు ఉన్నందువల్ల దానిని మొదటి రెండు చరణాలకే పరిమితం చేయాలని భారత రాజ్యాంగ సభ నిర్ణయించింది. ఈ మేరకు దేశ తొలి రాష్ట్రపతి డా. బాబూరాజేంద్రప్రసాద్ 1950 జనవరి 24న ఒక ప్రకటన చేశారు. అంతకు ముందు 1937లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో కూడా జాతీయ నాయకులు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 1939 జూలై 1న 'హరిజన' పత్రికలో రాసిన వ్యాసంలో కొన్ని వర్గాల ప్రజలు ఆక్షేపించేటట్లయితే వందేమాతరం పాటను పాడనవసరం లేదని గాంధీజీ కూడా స్పష్టం చేశారు. అలాగే తన పుస్తకం 'నిర్మాణాత్మక కార్యక్రమం'లో వందేమాతరం పాటను ఇతరులపై బలవంతంగా రుద్దరాదని గాంధీజీ పేర్కొన్నారు. ముస్లింలకు అభ్యంతరకరంగా, కోపం తెప్పించేదిగా ఉండరాదని కూడా స్పష్టం చేశారు. 1896లోనే విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ మొట్టమొదటిగా వందేమాతరాన్ని ఆలపించారు. వందేమాతరంలోని మొదటి రెండు చరణాలనే ఆయన పాడారు. అవి వివాదరహితమయినవని ఆయన అభిప్రాయపడ్డారు. మిగతా చరణాలు దుర్గామాతను స్తోత్రించే విధంగా ఉన్నాయని ఆయన భావించారు.రాజ్యాంగ సభ వందేమాతర గేయానికి జాతీయ గీతంతో పాటు సమాన హోదా కల్పించలేదు. దానికి చట్టబద్ధత కూడా లేదు. కాని హోం మంత్రిత్వశాఖ తాజాగా విడుదల చేసిన ఉత్తర్వులలో వందేమాతరం గేయాన్ని తప్పనిసరిగా జాతీయ గీతం కంటే ముందు పాడాలని, ఆరు చరణాలను కూడా ఆలపించాలని నిర్బంధించడం అహేతుకం. ఇతర మతస్తులను కూడా హిందూమత ప్రాధాన్యం కలిగిన వందేమాతర గీతంలోని అన్ని చరణాలను ఆలపించాలని ఆజ్ఞాపించడం వారి మత స్వేచ్ఛకు, సెక్యులర్ భావనలకు భంగకరం.

# ఒక్క ఓటు-వంద లాభాలు

**మొదటిపేజీ తరువాయి –**

వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. దాదాపు 2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఏడాదికి రూ.2 వేల కోట్లు ఆదా అయితే చాలా పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు. గత ప్రభుత్వం గనులు, ఎక్సైజ్ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లిందని వైఎస్సార్సీపీపై పయ్యావుల విమర్శించారు.పులివెందుల నియోజక వర్గంలోని సమస్యలు : పులివెందుల నియోజకవర్గంలోని సమస్యలను కూడా గత పాలకులు పట్టించుకోలేదని ఆర్థిక మంత్రి విమర్శించారు. సీఎం చంద్రబాబు నిర్వహిస్తున్న జిల్లాల వారీ సమీక్షల్లో భాగంగా పులివెందుల నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలు వెలుగులోకి వచ్చాయని ఆయన వివరించారు. మల్లెల గ్రామంలో MJPAPBCWR (Mahatma Jyotiba Phule Andhra Pradesh Backward Classes Welfare Residential) Girls Schoolకు నిర్మాణం కోసం రూ.19.62 కోట్లు నిధులను పెండింగులో ఉన్నాయన్నారు. బనానా ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ హౌస్ నిర్మాణాన్ని గాలికి వదిలేశారని దానిని ప్రారంభించేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటోందని తెలిపారు. పులివెందుల మున్సిపాల్టీ పరిధిలో సమగ్ర నీటిసరఫరా పథకం నిర్మాణం పూర్తి చేయలేదని విమర్శించిన ఆర్థిక మంత్రి దీని బిల్లులను కూడా పెండింగులో పెట్టిందని వెల్లడించారు. వేంపల్లి నుంచి గండి వరకు రోడ్ విస్తరణ, కాలేటి వాగు రిజర్వాయర్ పనులు వంటివి గత ప్రభుత్వ హాయంలో ఏ మాత్రం పట్టించుకోలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.రాయలసీమ హార్టీ కల్చర్ హాబ్‌కు ప్రకటించిన ప్రత్యేక పాకేజీ వల్ల దిల్లీ నుంచి వచ్చి కళ్యాణ దుర్గం నియోజకవర్గంలోని పొలాలను కొంటున్నారని దానిమ్మలు పండిస్తున్నారని వెల్లడించారు. చంద్రబాబు చొరవతో రాయలసీమ ఉత్పత్తులకు అరకు తరహాలో అంతర్జాతీయ బ్రాండింగ్ రాబోతోం దంటూ సంతోషం వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రాజెక్టులకు జగన్ మోహన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని పయ్యావుల కేశవ్ వివరించారు. 102 రాయలసీమ ప్రాజెక్టులను ఒక్క సంతకంతో జగన్ రద్దు చేశారని ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించడం లేదని నాడు కేంద్రానికి అప్పటి ఇరిగేషన్ స్పెషల్ సీఎస్‌గా ఉన్న ఆదిత్యనాథ్ దాస్ స్పష్టం చేశారంటూ ఆ డాక్యుమెంట్లను మంత్రి సభలో ప్రవేశపెట్టారు.గోబెల్స్ తరహాలో ప్రచారం చేయడానికి మీడియాను అడ్డం పెట్టుకుని నయా నాజీల తరహాలో వైఎస్సార్సీపీ తయారయ్యిందని మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. బడ్జెట్ ప్రసంగంలో వైఎస్సార్సీపీ గురించి 16సార్లు, చంద్రబాబు గురించి 13సార్లు ప్రస్తావించారని సాక్షి రాసిందని, వాస్తవానికి చంద్రబాబు చేసిన మంచి పనుల గురించి ప్రతి పేజీలోనూ వైఎస్సార్సీపీ చేసిన ఘోరాలను ప్రతి పేరాలో ప్రస్తావించాలంటూ పయ్యావుల వ్యాఖ్యానించారు. కూటమి జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన లాభాలను వైఎస్సార్సీపీ, వైఎస్ హయాంలో జరిపిన భూ కేటాయింపులు కలిగిన నష్టాలను ఆయన ఏకరువు పెట్టారు.

**వైఎస్ హయాంలో ఒక్క కంపెనీ కూడా రాలేదు :**

చంద్రబాబు హయాంలో భూములు కేటాయిస్తే కియా, ఎజూ, అశోక్ లేలాండ్, హీరో కంపెనీ, టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ ఏఐ డేటా సెంటర్ వంటి సంస్థలు వచ్చాయని తెలిపారు. వైఎస్ హయాంలో ఇచ్చిన భూముల్లో ఒక్క కంపెనీ కూడా రాలేదని గుర్తు చేశారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్, ఓ వ్యాన్ పిక్, ఓ బ్రాహ్మణి స్టీల్స్‌కు భూములిచ్చినా ఒక్క ఎంఎస్ఎంఈ కూడా రాలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.ఒక్క ఓటు – వంద లాభాలు అంటూ, అమరావతికి రూ.12 వేల కోట్లు, పోలవరానికి రూ.15 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ.11 వేల కోట్లు, విశాఖకు గూగుల్ డేటా సెంటర్, విశాఖకు రైల్వే జోన్ సాధించామని కేశవ్ వివరించారు. ఒక్క ఓటు – రాయలసీమ హార్టీకల్చర్ హబ్, అమరావతికి క్వాంటం వ్యాలీ, విద్యుత్ ఛార్జీల తగ్గింపు, నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే లైన్లు తీసుకువచ్చిందన్నారు.ఒక్క ఓటుతో ఆడబిడ్డలకు భద్రత, రాయలసీమకు హంద్రీ-నీవా కాల్వల ద్వారా కృష్ణా జలాలు తీసుకువచ్చాయన్నారు. ఒక్క ఓటురాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, టీచర్ రిక్రూట్‌మెంట్, పోలీస్ కానిస్టేబుళ్ల నియామకం, గుంతల్లేని రోడ్లు తీసుకువచ్చాయని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం గత 20 నెలల్లో చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆకట్టుకునేలా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రసంగం సాగింది.

# స్వదేశంలో ట్రంప్ పట్ల తీవ్ర వ్యతిరేకత

**మొదటిపేజీ తరువాయి –** అమెరికా 48వ అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బాధ్యతలు చేపట్టిన ఏడాది కాలంలోనే ఆయన రేటింగ్ అత్యంత దారుణంగా పడిపోయింది. తాజాగా యాహూ/యుగోవ్ నిర్వహించిన సర్వేలో 40 శాతం మంది అమెరికన్లు ట్రంప్‌ను 'అమెరికా చరిత్రలోనే అత్యంత చెత్త అధ్యక్షుడు'గా పేర్కొన్నారు. గతంలో అమెరికా అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన ఎవరికీ ఈ స్థాయిలో వ్యతిరేకత ఎదురుకాలేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**సర్వేలోని ముఖ్యాంశాలు..**

కేవలం 12 శాతం మంది మాత్రమే ట్రంప్‌ను 'అద్భుతమైన అధ్యక్షుడు' గా భావిస్తుండగా.. 53% మంది ఆయనను 'విఫల అధ్యక్షుడు' గా ముద్ర వేశారు. ట్రంప్ ఆమోదం రేటింగ్ 39 శాతానికి పడిపోగా.. వ్యతిరేకత 58 శాతానికి పెరిగింది. ముఖ్యంగా వలస వ్యతిరేక విధానాలు, హెచ్-1బీ వీసా నిబంధనల కఠినత, మరియు వాణిజ్య యుద్ధం వంటి నిర్ణయాలపై అమెరికన్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**వరుస వివాదాలు..**

గతేడాది 'లిబరేషన్ డే' పేరుతో వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాలు వికటించాయి. స్వదేశంలోనూ దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అలాగే ప్రతిపక్ష డెమొక్రాట్ల నియంత్రణలో ఉన్న నగరాల్లో 'నేషనల్ గార్డ్' ను మోహరించడం వంటి నిర్ణయాలు ప్రజా వ్యతిరేకతను మరింత పెంచాయి.

**మధ్యంతర ఎన్నికలపై ప్రభావం..**

ప్రజాదరణ పడిపోతుండటంతో 2026లో జరగబోయే మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఓటమి తప్పదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ సెనేట్ డెమొక్రాట్ల వశమైతే తనపై అభిశంసన వేటు పడే అవకాశం ఉందని ట్రంప్ స్వయంగా తన మద్దతుదారులను హెచ్చరించడం అక్కడి రాజకీయ వేడిని సూచిస్తోంది.ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహాన్ని గమనించిన ట్రంప్ యంత్రాంగం ఇప్పుడు వ్యూహాలు మారుస్తోంది. మిన్నెసోటాలో వలసదారులపై అణిచివేతను ఆపడం, ఉక్కు, అల్యూమినియంపై సుంకాలను తగ్గించడం వంటి దిద్దుబాటు చర్యలు చేపట్టింది. అయితే, ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, ఈ చర్యలు ఓటర్ల మనసు మార్చలేవని తాజా పోల్ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

# నకిలీ మానవ హక్కుల సంఘాలపై ఎన్‌హెచ్ఆర్సీ ఉక్కుపాదం

**మొదటిపేజీ తరువాయి –** తమ పేరును పోలిన పేర్లతో రిజిస్టర్ అయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న నకిలీ సంస్థలు, వ్యక్తులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సీ) తీవ్రంగా స్పందించింది. ఇలాంటి సంస్థలపై దేశవ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఈ మేరకు తీసుకున్న చర్యలపై రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని గురువారం స్పష్టం చేసింది.ఇటీవల తమ దృష్టికి వచ్చిన ఓ ఘటనను ఎన్‌హెచ్ఆర్సీ ఉదహరించింది. ఢిల్లీ ప్రభుత్వంతో 2022లో 'నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌హెచ్ఆర్సీ)' పేరుతో ఓ ఎన్జీవో రిజిస్టర్ అయినట్లు ఫిర్యాదులు అందాయని తెలిపింది. ఆ సంస్థ తమకు నీతి ఆయోగ్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖల గుర్తింపు ఉందని ప్రచారం చేసుకుంటోందని పేర్కొంది. కర్ణాటకకు చెందిన వెంకటేశ్ అనే వ్యక్తి ఈ సంస్థకు 'స్టేట్ చైర్మన్'గా వ్యవహరిస్తున్నట్లు తేలిందని వెల్లడించింది.ఈ వ్యవహారం తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కమిషన్, దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఇలాంటి మోసపూరిత పేర్లు ప్రజలను గందరగోళానికి గురిచేస్తాయని, ఈ సంస్థలు ఎన్‌హెచ్ఆర్సీలో భాగమని లేదా తమచే గుర్తింపు పొందాయని భ్రమ కల్పిస్తున్నాయని అభిప్రాయపడింది. ఇది ప్రజల్లో కమిషన్ పట్ల నమ్మకాన్ని దెబ్బతీయడమే కాకుండా, నిధుల దుర్వినియోగానికి దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో పలుమార్లు హెచ్చరించినా, ఉల్లంఘనలు కొనసాగుతున్నాయని పేర్కొంది.ఈ నేపథ్యంలో, అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు,




డీజీపీలకు నోటీసులు జారీ చేసింది. ఎన్‌హెచ్ఆర్సీ పేరును దుర్వినియోగం చేస్తున్న సంస్థలను గుర్తించి, వాటి రిజిస్ట్రేషన్లను రద్దు చేయడంతో పాటు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రత్యేకించి, ఢిల్లీలో రిజిస్టరై కర్ణాటకలో కార్యకలాపాలు సాగిస్తున్న సదరు నకిలీ సంస్థపై తీసుకున్న చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల ఉన్నతాధికారులను ఆదేశించింది.

# ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి –** పలు చరిత్రాత్మక ఒప్పందాలకు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ వంటి భవిష్యత్ సాంకేతికతల్లో నైపుణ్యాలు కల్పించేందుకు దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోనుంది. అలాగే, ఏఐ, క్వాంటం టెక్నాలజీలలో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు యూనిసీసీ సంస్థతో కలిసి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ సంస్థతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ కోసం ఐఐటీ మద్రాస్‌తోనూ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకోనుంది. ప్రముఖ టెక్ సంస్థ ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై కూడా ఈ సదస్సులో కీలక ప్రకటన చేయనున్నారు.రేపు ఉదయం 9:30 గంటలకు జరిగే ప్లీనరీ సెషన్‌లో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద, టీసీఎస్ ప్రతినిధులతో కలిసి చంద్రబాబు ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, డబ్ల్యూఈఎఫ్ సీఈఓ బోర్గే బ్రెండేతో కలిసి కృత్రిమ మేధస్సు అంశంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో భాగంగా యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతినిధి బృందంతో పాటు అరామ్కో, అడోబ్, ఆటోడెస్క్ వంటి కంపెనీల అధిపతులతోనూ ముఖ్యమంత్రి విడివిడిగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంపై చర్చలు జరుపుతారు.

# మంచి ఫలితాలు సాధించారు

**మొదటిపేజీ తరువాయి –** పొన్నం ప్రభాకర్, నామా నాగేశ్వరరావు ఆయనను కలిశారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ కూడా ఉన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నట్లు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఫలితాలపై రాహుల్ గాంధీ, ఖర్గే అభినందించారు.ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించామని అన్నారు. తెలంగాణకు పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలుచేస్తామని స్పష్టం చేశారు. సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ప్రజా తెలంగాణ లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్లే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు.

# కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు



**మొదటిపేజీ తరువాయి –** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నామని, మే నెల మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తామని తెలిపారు. తమ పార్టీ పేరులో 'తెలంగాణ' ఉంటుం దని స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదా బోధన్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అవకాశం ఉందని అన్నారు. అయితే సిద్దిపేట మొదటి ప్రాధాన్యత అన్నారు.హైదరాబాద్‌లోని జాగృతి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడు తూ, ఆర్టీసీని ప్రభుత్వ సంస్థగా మార్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంతో బస్సుల ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని, దీంతో ఉద్యోగులపై పని ఒత్తిడి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే బస్ బాడీ బిల్డింగ్ యూనిట్‌ను కర్ణాటకలోని దావణగెరెకు తరలించి అన్యాయం చేశారని అన్నారు.స్వయంగా మహిళలే అసలు ఉచిత బస్సు పథకం ఎందుకు పెట్టారని ప్రశ్నిస్తున్నారని కవిత తెలిపారు. ఉచిత బస్సుల కారణంగా మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిందని, అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. మహిళలతో పాటు వికలాంగులకు కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ హయాంలో కార్మికులు 52 రోజుల పాటు సమ్మె చేస్తే యూనియన్లను రద్దు చేశారని ఆరోపించారు. కానీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని అన్నారు. అధికారంలోకి వస్తే యూనియన్లను తిరిగి ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మాటను ఇప్పటి వరకు నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్ల కోసం ఈ నెల 24న తలపెట్టిన చలో సెక్రటేరియట్‌కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు.

# ఇది బాబు భజన.. అన్నీ తప్పుడు లెక్కలే

**మొదటిపేజీ తరువాయి –** మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు."మోసానికి షర్టు, ప్యాంటు వేస్తే అది చంద్రబాబే. అబద్ధానికి రెక్కలు కడితే అది కూడా చంద్రబాబే" అంటూ జగన్ ఘాటు వ్యాఖ్యలతో ప్రసంగాన్ని ప్రారంభించారు. చంద్రబాబు పాలన "పబ్లిసిటీ పీక్.. పర్ఫామెన్స్ వీక్" అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను మూడు బడ్జెట్‌లలోనూ గాలికి వదిలేసి అన్ని వర్గాల ప్రజలను వెన్నుపోటు పొడుస్తున్నారని ఆరోపించారు.ఆర్థిక లెక్కలన్నీ తప్పుల తడకలేనని జగన్ అంకెలతో సహా వివరించారు. 2024-25లో రూ.1.19 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పి, వాస్తవానికి రూ.94,937 కోట్లు మాత్రమే రాబట్టారని తెలిపారు. పది నెలల్లో రాష్ట్ర ఆదాయ వృద్ధి కేవలం 4.25 శాతమేనని పేర్కొన్నారు. కాగ్ రిపోర్ట్ ప్రకారం, దేశంలోని 23 రాష్ట్రాల్లో సొంత ఆదాయాల పురోగతిలో ఏపీ చివరి నుంచి రెండో స్థానంలో (22వ ర్యాంక్) ఉందని, ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో 2026-27 నాటికి ఆదాయం 45% పెరుగుతుందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్లే రాష్ట్ర ఆదాయం 'బాబు అండ్ కో' జేబుల్లోకి వెళ్తోందని, "దోచుకో.. దాచుకో.. పంచుకో" అనే విధానం అమలవుతోందని జగన్ ఆరోపించారు. అప్పుల వివరాలను బడ్జెట్‌లో చూపించకపోవడం పారదర్శకత లేకపోవడానికి నిదర్శనమన్నారు. మహిళలకు రూ.1,500, నిరుద్యోగ భృతి వంటి హామీలకు నిధుల కేటాయింపు ఏదని ప్రశ్నించారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజల డబ్బుతో కొలంబో, ఢిల్లీ అంటూ విమానాల్లో తిరుగుతూ క్రికెట్ మ్యాచ్ లు చూస్తూ, స్టేడియాల్లో జల్సాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. "రాత్రికి కొలంబోలో ఉంటాడు, మరుసటి రోజు ఉదయం విజయవాడలో ఉంటాడు.సాయంత్రానికి ఢిల్లీ వెళతాడు... అంతా ప్రైవేటు విమానాలే. దేశంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలా జల్సాలు చేయడం ఎక్కడైనా ఉందా? చంద్రబాబుకు ఒక విమానం, లోకేశ్ కు ఒక విమానం, పవన్ కల్యాణ్ కు ఓ విమానం... అందరూ గాల్లోనే ఉంటారు. క్రికెట్ మ్యాచ్ చూడాలంటే కొలంబోనే వెళ్లాలా... టీవీలో చూస్తే కనపడదా... నేను కూడా టీవీలోనే చూశాను" అంటూ జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

# ఈ నెల 26 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు


**మొదటిపేజీ తరువాయి –** తదితర రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి ప్రాజెక్టులు, యూరియా కొరత, ఉద్యోగ నియామకాలు, హిల్ట్ పాలసీ వంటి సమస్యలపై అసెంబ్లీ వేదికగా గళమెత్తనున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్షాల దాడిని సమర్థవంతంగా ఎదుర్కోవాలనే అంశాలపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈసారి బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత, మాజీ సీఎం కేసీఆర్ వస్తారా? లేదా అనే ప్రశ్నలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. ఒకవేళ కేసీఆర్ బడ్జెట్ సమావేశాలకు హాజరైతే మరింత ఇంట్రెస్టింగ్‌గా ఉండే అవకాశం ఉంది.

**3 లక్షల కోట్లతో గతేడాది బడ్జెట్ :** 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,04,965 కోట్ల అంచనా వ్యయంతో కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆ బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆర్థిక మంత్రి భట్టి తెలిపారు. ఆరు గ్యారంటీలకు సుమారు రూ.56,084 కోట్లను కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు కాగా, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా వెల్లడించారు. రాష్ట్రం రుణాలు రూ.5,04,814 కోట్లుగా ఉన్నాయని తెలిపారు. శాసనసభలో బడ్జెట్‌పై భట్టి విక్రమార్క 1.43 గంటల పాటు ప్రసంగించిన సంగతి తెలిసిందే.

**మార్పు తెచ్చేలా మా పాలన :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని, తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిరంతరం పనిచేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ప్రజలకు నిజాలు చెప్పకపోతే స్వార్ధపరులు చెప్పేవే నిజమని అనుకుంటారని, మార్పు తెచ్చేలా బాధ్యతాయుత పాలన అందిస్తామని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు ఇవే...

1. మహాలక్ష్మి పథకం
ప్రతి మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం
రూ. 500 కే గ్యాస్ సిలిండర్
ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.
2. రైతు భరోసా
రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి ఎకరాకు రూ. 15,000.
వ్యవసాయ కూలీలకు(కౌలు రైతులు) రూ. 12,000 ఆర్థిక సాయం.
వరి పంటకు రూ. 500 బోనస్.
3. గృహ జ్యోతి



ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పంపిణీ.
4. ఇందిరమ్మ ఇళ్లు
ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు. స్థలం ఉండి అర్హులైన వారికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం.
తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలం కేటాయింపు.
5. రాజీవ్ యువవికాసం
విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు.
ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్థాయిలో పాఠశాలల ఏర్పాటు.
6. చేయూత
వృద్ధులు, వితంతువులు ఇతరులకు నెలకు రూ. 4,000 ఆసరా పెన్షన్.
రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 10 లక్షల వరకు ఉచిత బీమా.

ఈ ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ఎన్నికల సమయంలో విస్తృతంగా ప్రచారం చేయడంతో అధికారంలోకి వచ్చింది. మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ప్రస్తుతం ఐటీ శాఖ మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు వ్యవహరించారు. ఈసారి బడ్జెట్ సమావేశాల్లో ఆరు గ్యారెంటీల ప్రస్తావన కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నుంచి రానున్నట్లు సమాచారం.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**దుబ్బాక ప్రతినిధి ఫిబ్రవరి 19 (వార్త సంధ్య ):** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సౌజన్యంతో బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. దుబ్బాక మండలం ఆరెపల్లె గ్రామానికి చెందిన చెట్టి నర్సింలు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా, విషయం తెలుసుకున్న నాయకులు కుటుంబాన్ని పరామర్శించి సహాయం అందించారు. చీకోడ్ మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చీకోడ్ గ్రామ ఉప సర్పంచ్ బొందనగారి మల్లేశం, ఆరెపల్లె గ్రామ ఉప సర్పంచ్ బైరగౌని బాలగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చెట్టి కృష్ణం రాజు, చెట్టి భూపతి, చెట్టి గంగాధర్, చెట్టి అనంతరాములు, చెట్టి నారాయణలు కలిసి బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చీకోడ్ ఎంపీటీసీ పరిధిలోని పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడమే తమ లక్ష్యమని తెలిపారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడతామని పేర్కొన్నారు.

## బీసీలకు రాజ్యసభలో అవకాశం కల్పించండి

### : బొంగు వెంకటేష్ గౌడ్ డిమాండ్



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 ( వార్త సంధ్య )** : తెలంగాణ రాష్ట్రం నుండి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ సీట్లలో బీసీలకు అవకాశం కల్పించాలని ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ బొంగు వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలకు రాజ్యసభలో ప్రాతినిధ్యం ఇవ్వడం సామాజిక న్యాయానికి తగిన నిర్ణయమని ఆయన అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ సామాజిక న్యాయం, కులగణన, రాజ్యాంగ విలువల గురించి మాట్లాడుతున్న నేపథ్యంలో, అదే ఆచరణలో చూపుతూ రాజ్యసభ స్థానాలను బీసీలకు కేటాయించాలని ఆయన కోరారు. పూలే, అంబేద్కర్ ఆలోచనలతో నడుస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వానికి ఇది ఒక పరీక్షగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. పెద్దల సభగా భావించే రాజ్యసభలో బీసీలకు అవకాశం కల్పించడం ద్వారా తెలంగాణలో సుమారు 65 శాతం జనాభా ఉన్న బీసీ వర్గాలకు న్యాయం చేసినట్లవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజా పాలనను అమలు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. రాజ్యసభ స్థానాలను రెడ్డి, వెలమ, కమ్మ వంటి అగ్రవర్గాలకు కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీని నడి బజారులో దోషిగా నిలబెడతామని, సామాజిక న్యాయాన్ని విస్మరించిన పార్టీగా ప్రజల్లో ముద్ర వేస్తామని హెచ్చరించారు. తెలంగాణలో తరతరాలుగా అగ్రకుల ఆధిపత్యంలో బీసీలు అన్యాయానికి గురవుతున్నారని, అందువల్ల ప్రతి అవకాశంలోనూ అన్ని రంగాలలో బీసీల హక్కుల కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని బొంగు వెంకటేష్ గౌడ్ తెలిపారు.

## మోండలీజ్ కంపెనీ ఆఫ్రో సంస్థల ఆధ్వర్యంలో

## యువత అభివృద్ధి కార్యక్రమము



**నల్లజర్ల, ఫిబ్రవరి 20 (వార్త సంధ్య) :** కోకో లైఫ్ సామాజిక అభివృద్ధి కార్యక్రమములో భాగంగా మోండలీజ్ కంపెనీ వారి ఆర్థిక సహకారముతో గురువారం ఆఫ్రో (యాక్షన్ ఫర్ ఫుడ్ ప్రొడక్షన్) సంస్థ ద్వారా స్థానిక ఎస్. ఆర్. కె. డిగ్రీ కళాశాల నల్లజర్ల నందు యువత అభివృద్ధి కార్యక్రమము ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల నియంత్రణ మరియు సైబర్ నేరాలు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్లజర్ల సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఎస్. ఆంజనేయబాబు మాట్లాడుతూ యువత సామజిక మాధ్యమాలలో వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని హెచ్చరించారు, సైబర్ క్రైమ్ నేరాలకు దూరంగా ఉండి సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకొని మోసపోవద్దని, డిజిటల్ అరెస్ట్ వంటి నకిలీ ఫోన్ కాల్స్ వస్తే వెంటనే సైబర్ సెల్ నకు తెలియచేయాలని సూచించారు. యువత అతి వేగంగా వాహనాలను నడిపి ప్రాణాలు కోల్పోవద్దని రోడ్డు నియమ నిబంధనలను పాటించి ఆదర్శంగా నిలవాలని తెలియచేసారు. మండల ప్రభుత్వ వైద్యాధికారి ఎస్. కె. సిరాజ్ మరియు సిహెచ్ఓ.ఎన్.వి. శాస్త్రి మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటిని వినియోగించి భవిష్యత్తుని అంధకారము చేసుకోవద్దని వ్యక్తిగత, నవసమాజ నిర్మాణములో యువత భాగస్వామ్యులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఆఫ్రో సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ పి. విజయ ప్రసాద్, ఏరియా ఫీల్డ్ ట్రైనర్స్ గంగా రత్నం, వై. రాజేష్ , కళాశాల చైర్మెన్ వసుంధర దేవి, బోర్డు యాజమాన్యం, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి. వీరాంజనేయులు, ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ కే. సుబ్రహ్మణ్యం, లెక్చరర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. యువత అభివృద్ధికి సంబందించిన ఇటువంటి పలు కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని కళాశాలల్లో నిర్వహిస్తామని ఆఫ్రో సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ పి.విజయ ప్రసాద్ తెలియచేసారు.

## మహిళా బిల్డింగ్‌కు భూమిపూజ చేసిన సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్స దేవరాజు





**దుబ్బాక ప్రతినిధి ఫిబ్రవరి 19(వార్త సంధ్య ):** సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలం అచ్చుమాయ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పరుశురాం నగర్ గ్రామంలో నూతనంగా మంజూరైన మహిళా బిల్డింగ్‌కు భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని గౌరవ గ్రామ సర్పంచ్ మరియు దుబ్బాక సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్స దేవరాజు నిర్వహించారు. మహిళల అభ్యున్నతి, సాధికారత కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ఈ భవనం గ్రామ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, వివిధ సంక్షేమ కార్యక్రమాలకు ఈ భవనం వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సీసీ, సీఏ, వీఓ అధ్యక్షురాలు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ నీ కలిసిన గుండాల మండల ఆర్య వైశ్యులు

### - నూతన మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లర్ల వెంకన్న కు మండల నాయకుల సన్మానం

**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 19(వార్త సంధ్య) :** తెలంగాణ ఆర్య వైశ్య కార్పోరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత గుప్తా ను గుండాల మండల ఆర్య వైశ్యులు బుధవారం హైదరాబాద్ అరణ్య భవన్ లోని కార్పొరేషన్ ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది , ఈ సందర్భంగా గుండాల మండల నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో చేపట్టబోయే వాసవి మాత ఆలయ నిర్మాణం గురించి వివరించటం జరిగిందనీ మరియు కార్పొరేషన్ ద్వారా ఆర్య వైశ్యుల అభ్యున్నతికి తోడ్పడాలని కోరడం జరిగిందనీ మండల నాయకులు తెలిపారు , అందుకు కాల్వ సుజాత గుప్తా సానుకూలంగా స్పందించారని తెలిపారు , ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్ బజ్జూరి రవీందర్ తో పాటు గుండాల మండల ఆర్య వైశ్య నాయకులు శ్రీరంగం నర్సయ్య ,



బజ్జూరి నాగరాజు, శామిషెట్టి శ్రీనివాస్, దుబ్బ కోటేశ్వర్,అప్పిశెట్టి రాములు, గజ్జి నాగరాజు , అమరవాది వెంకన్న,కొత్త గణేష్, కొత్త వెంకటేష్, తళ్ళం యాదగిరి, బుక్క శేఖర్, ఇమ్మడి నటరాజు పాల్గొన్నారు, నూతన వైస్ చైర్మన్ కు సన్మానం కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూరు మున్సిపాలిటీ లో



ఒకటవ వార్డు నుండి భారీ మెజారిటీతో గెలిచిన కౌన్సిలర్ పల్లెర్ల వెంకన్న గుప్తా ఏకగ్రీవంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా గుండాల మండల నాయకులు ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలుపుతూ సన్మానించారు , ఈ సందర్భంగా నూతన వైస్ చైర్మన్ వారికి కృతజ్ఞతలు తెలియజేసారు

## శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం




**దుబ్బాక ప్రతినిధి ఫిబ్రవరి 19(వార్త సంధ్య ) :** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంబీర్పూర్ గ్రామం లో శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారులుగా బాధ్యతలు చేపట్టి తరగతులను నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, క్రమశిక్షణ మరియు ఉపాధ్యాయ వృత్తిపై గౌరవాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షరీఫ్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శషివర్ధన్, కలెక్టర్లుగా భవిష్య రెడ్డి మరియు శివాని రెడ్డి, జాయింట్ కలెక్టర్‌గా ప్రణీత్, జిల్లా విద్యాశాఖ అధికారిగా విశ్వతేజ, మండల విద్యాశాఖ అధికారులుగా శేషాంక్ మరియు జాన్ మణిదీప్ బాధ్యతలు నిర్వర్తించారు. ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా తరగతులు బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, అఖిల, శ్రీలత, శ్యామాల, రేఖ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలో పాల్గొన్నా

### ఎ.ల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (వార్త సంధ్య):** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా యువకులతో భారీ ర్యాలీతో మాన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ స్వరాజ్య స్థాపకుడు, ధైర్యసాహసాల ప్రతీక, ప్రజాహిత పరిపాలనకు ఆదర్శప్రాయుడైన మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ గారికి తన వినమ్ర నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన దేశభక్తి, పరాక్రమం, ధర్మనిరతమైన పాలన నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,జగదీష్ యాదవ్,జక్కిడి రఘువీర్ రెడ్డి గార్లు పలువురు సీనియర్ నాయకులు,కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు,యువత,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీగంగామాత శివపార్వతుల కళ్యాణ మహోత్సవం.



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 19(తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రాయికల్ చెర్ల కొండాపూర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ గంగామాత శివపార్వతుల కళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ నుండి విగ్రహాల మంగళ వాయిద్యాలతో కళ్యాణ మండపంలోకీ తీసుకవచ్చి,వేదికపై అలంకరించి బ్రహ్మణోత్తములు



గణపవరపు మల్లికార్జున , ధూపం శివప్రసాద్ వేద మంత్రాల సాక్షిగా భక్తుల కోలాహలం మధ్య కళ్యాణం ఘన oగా నిర్వహించారు. అనంతరం వేలాది భక్తులు స్వామి వారి అన్నప్రసాదాలు స్వీకరించారు. మున్సిపల్ చైర్మన్ కట్కం రవింధర్ ,వైస్ ఛైర్మన్ తురగ సౌజన్య లు అమ్మవారి దర్మించుకుని ప్రత్యేక పూజలు చేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దేవుని నారాయణ , మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు తోపారపు రవింధర్,పల్లి కొండ పోచయ్య ఉట్నూరి రమేష్ ,కల్లేడ రంజిత్ ,చిట్యాల సురేష్ కౌన్సిలర్ లు కల్లెడ ధర్మపురి ,కునారపు మానస ,తోపరపు ప్రాశాంతి ,మేముల మౌనిక భూక్య రాకేష్ నాయక్ , పుర్రె శ్రీధర్ , పల్లి కొండ గంగాధర్, నాయకులు శ్రీధర్ రెడ్డి,భూమేష్ ,ఆశన్న,సురేష్,రాము తదితరులు పాల్గొ న్నారు.

## రిపేరీలో ఉన్న చేతిపంపుకు ప్రాణం గ్రామస్తులకు తాగునీటి ఊరట

### ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు స్పందన కంబదూరులో హ్యాండ్ పంప్ మరమ్మతు పూర్తి



**కంబదూరు వార్త, సంధ్య ప్రతినిధి :** కంబదూరు మండల కేంద్రంలోని ఆర్డిటి పాఠశాల సమీపంలో ఉన్న చేతిపంపు బోరు చాలాకాలంగా రిపేరీలో ఉండడంతో స్థానికులు తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేసవికాలం ప్రారంభం కావడంతో సమస్య తీవ్రంగా మారిన నేపథ్యంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు వెంటనే స్పందించారు. కంబదూరు ఎంపీడీవో సూర్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ జేఈ జార్జ్ పర్యవేక్షణలో హ్యాండ్ పంప్ మెకానిక్ భార్గవ్ మరమ్మతులు చేపట్టి చేతిపంపును పనిచేసేలా చేశారు. మరమ్మతుల అనంతరం చేతిపంపు ద్వారా నీరు రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. వేసవి దృష్ట్యా తాగునీటి వనరులను సక్రమంగా నిర్వహించి, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. ప్రజల అవసరాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించడం పట్ల స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి మాతృమూర్తి అండ : మాకొడికిలో ప్రశంసనీయమైన విరాళం

### భారతి కుమారుడు గిరీష్ . 10,000 అందజేత



**కళ్యాణదుర్గం వార్త సంధ్య ప్రతినిధి శెట్టూరు** (మాకొడికి సొంత ఊరిపై మమకారం, చదువుకున్న బడిపై గౌరవం చాటుకుంటూ మాకొడికి గ్రామానికి చెందిన భారతి ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం ఆమె లిరూ. 10,000రూపాయల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అందజేశారు. కుమారుడి ప్రోత్సాహం - తల్లి ఉదారత భారతి గారి కుమారుడు గిరీష్ ప్రస్తుతం బెంగళూరులో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. తాను పుట్టి పెరిగిన ఊరిలోని పిల్లలకు మెరుగైన వసతులు అందాలనే ఉద్దేశంతో, పాఠశాలకు ఆర్థిక సాయం చేయాల్సిందిగా గిరీష్ తన తల్లికి సూచించారు. కుమారుడి ఆలోచనను మనస్ఫూర్తిగా అభినందించిన భారతి, స్వయంగా పాఠశాలకు వెళ్లి ఈ విరాళాన్ని అందజేశారు.

దాత: భారతి (మాకొడికి గ్రామం). ప్రేరణ: కుమారుడు గిరీష్ (బెంగళూరులో ప్రైవేట్ ఉద్యోగి).

మొత్తం: 10,000/- రూపాయలు. స్వీకర్త ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు "ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు ముందుకు రావడం ఎంతో స్ఫూర్తిదాయకం. భారతి అందించిన ఈ మొత్తం పాఠశాల అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుంది." శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు. తమ వంతు సాయంగా విరాళం అందించిన భారతి , గిరీష్ గ్రామస్థులు మరియు పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఈ చర్య గ్రామంలోని మరికొందరికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఆశిద్దాం.

## భారత జాతి వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ

### - రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 19:** భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి, మొఘల్ సామ్రాజ్యానికి ధీటుగా ఎదురొడ్డి, స్త్రీలను గౌరవిస్తూ, హిందూ ధర్మ పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఆ మహానుభావుడి జయంతి సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూర్ కాలనీ లో జైపూర్ కాలనీ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన శోభ యాత్ర లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆయన వీరత్వం, ధైర్యం, న్యాయపాలనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పిస్తున్నాం అని తిరుగులేని మరాఠా రాజ్య స్థాపకుడు, మత సామరస్యానికి పట్టం కట్టిన ఆదర్శ పాలకుడు, అసమాన పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరంజీవి గౌడ్, భవాని గౌడ్ , అనంతుల రాజిరెడ్డి, జైపూర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి , యాధి లాల్ మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ సహనం దాతృత్వాల కలయికే రంజాన్ ఉపవాస లక్ష్యం

### ముస్లిం తమ సంపాదన నుండి జకాత్ చెల్లించడం అవశ్యకం

### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

### రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం కార్పొరేషన్, ఫిబ్రవరి 19 (వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం ఇస్లాం మూల స్తంభంలో జకాత్ ముఖ్యమైనదని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా. రాష్ట్రమైనాటి నాయకులు నయీమ్ ఖురేషి స్థానిక ఓల్డ్ డిపో ఏరియాలో సైద్ తాజ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని నయీమ్ ఖురేషి మాట్లాడుతూ క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యమని ఇస్లాంలో నమాజు,ఉపవాసం, హజ్ ఎంత ముఖ్యమైనవో అలాగే జకాత్ కూడా ఒకటని సంపూర్ణ వర్గాలకు చెందిన ముస్లింలు తమ సంపాదన నుండి రెండున్నర శాతం జకాత్ చెల్లించడం అవశ్యకమని, దీని ద్వారా నిరుపేదలకు చేయూత అందించడం జరుగుతుందని ఎవరైతే కడుపునిండా తిని తన పొరుగువారి ఆకలితో అలమటించి పట్టించుకోకుండా ఉంటాడో అతను ముస్లిం కాదని మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు మనకు ఆదర్శమన్నారు. రంజాన్ కు ఇంకో ప్రాముఖ్యత ఉందని రంజాన్ నెలలో నే పవిత్ర ఖురాన్ అవతరించిందని రంజాన్ కు దివ్య ఖురాన్ అవతరించిన నెల అని కూడా అంటారని అన్నారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లేపల్లి కాశీవిశ్వానందం, ఇమంది ఉదయ్ కుమార్,ఎండీ షరీఫ్,జహీర్,ఎండీ రంజాన్ ఖాన్ ,లడ్డు,సైద్ తాజుద్దీన్,పాషా, ఇక్బాల్ ఖురేషి, ఎండీ జహీర్ ,సీనియర్ జర్నలిస్టు ఎండీ వాహబ్, జమీల్, ఎండీ ఫరీద్, ఎండీ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యం హత్యలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు భార్య పాత్ర

**ఛార్జిషీట్‌లో పేర్కొన్న సిట్**

**భర్తతో పాటు ప్రత్యక్షంగా పాల్గొని, హత్యకు ప్రేరేపించిన అనంతబాబు భార్య**

**నేరంలో అన్ని విధాలా అనంతబాబుకు సహకరించిన అనంత లక్ష్మీదుర్గ**

**సీసీటీవీ విశ్లేషణలో నిగ్గు తేలిన నిజం**

**అభియోగపత్రంలో పేర్కొన్న సిట్**



దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్యలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబుతో పాటు ఆయన భార్య అనంత లక్ష్మీదుర్గ అలియాస్ రోజా కూడా పాల్గొన్నారని సిట్ తేల్చింది. ఈ హత్యకు ప్రేరేపించటమే కాకుండా ఈ నేరంలో అనంతబాబుకు అన్నివిధాలా ఆమె సహకరించారని నిర్ధారించింది. హత్య తర్వాత ఆధారాల ధ్వంసం, మాయంలోనూ ఆమె కీలకంగా వ్యవహరించారని గుర్తించింది. సీసీ కెమెరాల్లోని దృశ్యాలను విశ్లేషించి హత్య సమయంలో ఘటనా స్థలంలోనూ, ఆ తర్వాత కూడా మృతదేహాన్ని తీసుకెళ్లిన వాహనంలో ప్రధాన నిందితుడైన అనంతబాబుతో కలిసి ప్రయాణించినట్లు నిగ్గు తేల్చింది.దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య కేసులో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు భార్య అనంత లక్ష్మీదుర్గ అలియాస్ రోజాను ఏ-2గా సిట్ చేర్చింది. హత్య, హత్యకు ప్రేరేపించటం, ఆధారాలు ధ్వంసం చేశారంటూ ఆమెపై అభియోగాలు మోపింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు జరిపిన సిట్ అధికారులు ఈ మేరకు రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టులో బుధవారం అభియోగ పత్రం దాఖలు చేశారు.వెలుగులోకి అనేక కొత్త అంశాలు: వైఎస్సార్సీపీ హయాంలో పోలీసులు ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేయకుండా, కీలకమైన సాంకేతిక ఆధారాలు సేకరించకుండా వదిలేయటమే కాకుండా ప్రధాన నిందితుడు అనంతబాబుకు కొమ్ముకాసేలా వ్యవహరించిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం గతేడాది జులైలో తదుపరి దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేసింది. ప్రాసిక్యూషన్‌కు సహకారం అందించేందుకు సీనియర్ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావును నియమించింది. సిట్ దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలు, కాల్ రికార్డులు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర సాంకేతిక ఆధారాలు, ఫోరెన్సిక్ విశ్లేషణలు చేయించింది. అందులో అనేక కొత్త అంశాలు వెలుగులోకి వచ్చాయి. వాటన్నింటినీ అభియోగపత్రంలో పొందుపరిచింది.అనంతబాబు, అతని భార్య లక్ష్మీదుర్గ వద్ద సుబ్రహ్మణ్యం 6 ఏళ్ల పాటు కారు డ్రైవర్‌గా పని చేశారు. ఆ సమయంలో తన పెళ్లి ఖర్చుల కోసం అనంతబాబు నుంచి రూ.50 వేలు అప్పు తీసుకున్నాడు. అందులో రూ.30 వేలు తిరిగి చెల్లించేశాడు. హత్యకు గురి కావటానికి 3 నెలల ముందు సుబ్రహ్మణ్యం అనంతబాబు దంపతుల దగ్గర ఉద్యోగం మానేశాడు. కక్ష పెంచుకున్న అనంతబాబు తనకు చెల్లించాల్సిన రూ.20 వేలు ఇవ్వాల్సిందేనంటూ సుబ్రమణ్యాన్ని, అతని కుటుంబ సభ్యుల్ని పదేపదే బెదిరించేవారు.కొన్ని గంటల్లోనే మృతదేహాన్ని డోర్ డెలివరీ: 2022 మే 19న రాత్రి 7.30 గంటల సమయంలో సుబ్రహ్మణ్యం, అతని స్నేహితుడు కలిసి వారు నివసించే రాంబగీచా అపార్ట్‌మెంట్ నుంచి బయటకు వెళ్లారు. అదేరోజు రాత్రి 8.09 గంటల సమయంలో అనంతబాబు సుబ్రహ్మణ్యం తండ్రికి ఫోన్ చేసి అతని గురించి ఆరా తీశాడు. తనకు చెల్లించాల్సిన రూ.20 వేలు ఇవ్వకపోతే కాళ్లు చేతులు, నరికేస్తానని బెదిరించాడు. 2022 మే 19న అనంతబాబు జన్మదినం కావటంతో అతను నివాసమైన శ్రీరామ్‌నగర్‌లోని శంకర్ టవర్ అపార్ట్‌మెంట్‌లో తన భార్య లక్ష్మీదుర్గతో కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు. ఆ రోజు రాత్రి 10.15 నుంచి 10.30 గంటల సమయంలో శంకర్ టవర్స్ పక్కనే ఉన్న నవభారత్ పబ్లిక్ స్కూల్ వద్ద సుబ్రహ్మణ్యం స్నేహితులతో కలిసి మద్యం తాగుతుండటంతో అనంతబాబు అక్కడికి వెళ్లి అతన్ని తన ఏపీ-39-డీ-0456 నంబరు ఐ-20 వాహనంలో ఎక్కించుకుని తీసుకెళ్లిపోయారు. తర్వాత కొన్ని గంటల్లోనే అతని మృతదేహాన్ని డోర్ డెలివరీ చేశారు.అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ కాకినాడలోని శంకర్ టవర్ అపార్ట్‌మెంట్‌లోని 401 నంబర్ ఫ్లాట్‌లో నివసించేవారు. సుబ్రహ్మణ్యం హత్య జరిగిన రోజు రాత్రి అదే అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్‌లో ఉన్నారు. సుబ్రహ్మణ్యం హత్యకు ముందు రాత్రి 10.20 నుంచి 10.22 గంటల మధ్య సెల్లార్‌లోని వాచ్‌మన్ గదిలోకి వెళ్లిన లక్ష్మీదుర్గ వాచ్‌మన్ కుమార్తెను పెద్ద కర్ర కావాలని అడిగారు. తన దగ్గర లేవని ఆమె సమాధానమివ్వగా ఏదో ఒక కర్ర తీసుకురావాలని ఒత్తిడి చేశారు.రోడ్డు ప్రమాదం జరిగిన ఆనవాళ్లే కనిపించలేదు: హత్య గురించి తనకు తెలియదని, ఆ సమయంలో తాను అక్కడలేనని ఆసుపత్రిలో బంధువులను పరామర్శించటానికి వెళ్లానని అనంతబాబు భార్య గతంలో పోలీసులకు వాంగ్మూలమిచ్చారు. అయితే ఆమె చెప్పిన ఆసుపత్రిలో ఆమె లేరని సీసీ ఫుటేజీల విశ్లేషణలో తేల్చిన సిట్ అధికారులు అదే సమయంలో ఆమె హత్య జరిగిన ఘటనా స్థలంలో ఉన్నట్లు సీసీ ఫుటేజీల్లోనే గుర్తించారు. మే19వ తేదీ అర్ధరాత్రి 12.53 గంటల సమయంలో అనంతబాబు సుబ్రహ్మణ్యం తండ్రికి ఫోన్ చేసి నాగమల్లితోట కూడలి వద్ద రోడ్డు ప్రమాదంలో సుబ్రహ్మణ్యం గాయాలపాలయ్యాడని ఆసుపత్రికి తీసుకెళ్తున్నానని చెప్పారు. ఆ సమయంలో అనంతబాబు సెల్‌టవర్ లొకేషన్ నాగమల్లితోట దగ్గర కాకుండా ఎన్.ఎఫ్.సీ.ఎల్ రోడ్డు ఏరియాలో, బృందావన్ కాలనీలో ఉంది. సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు నాగమల్లితోట కూడలి వద్దకు వెళ్లి చూడగా అసలు అక్కడ రోడ్డు ప్రమాదం జరిగిన ఆనవాళ్లే కనిపించలేదు.అదేరోజు అర్ధరాత్రి తర్వాత సుబ్రహ్మణ్యం మృతదేహాన్ని అనంతబాబు తన వాహనంలో తీసుకొచ్చి సుబ్రహ్మణ్యం కుటుంబ నివసించే అపార్ట్‌మెంట్ వద్ద పడేశారు. రూ.2 లక్షలు ఇస్తానని ఎవరికీ తెలియకుండా అంత్యక్రియలు చేయించాలని బెదిరించారు. బాధిత కుటుంబ సభ్యులు ఎదురుతిరగటంతో వెనక్కి వెళ్లిపోయారు.సుబ్రహ్మణ్యం హత్యకు ముందు, ఆ తర్వాత కూడా అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గలు వారు నివసించే శంకర్ టవర్స్ అపార్ట్‌మెంట్, ఎదురుగా ఉండే ఈశ్వర ధరణి అపార్ట్‌మెంట్స్‌లో పలుమార్లు హడావుడిగా తిరుగుతూ కనిపించారు. హత్యకు ముందు, తర్వాత నాలుగైదుసార్లు దుస్తులు మార్చుకుని కనిపించారు. ఇవన్నీ సీసీ ఫుటేజీలో నిక్షిప్తమయ్యాయి.ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకుని పరారై: కాకినాడలోని అమృత ఆసుపత్రి, ఆంజనేయస్వామి గుడి, భానుగుడి సెంటర్, బ్లూరే ఆసుపత్రి, బగీచా అపార్ట్‌మెంట్, ఈశ్వర ధరణి అపార్ట్‌మెంట్ ఇలా 14 చోట్ల నుంచి సీసీ కెమెరాల దృశ్యాల్ని సిట్ అధికారులు సేకరించారు. ఏపీ-39-డీ-0456 నంబరు ఐ-20 వాహనం హత్య జరిగిన రోజు రాత్రంతా పలుచోట్లకు తిరుగుతూనే కనిపించింది. మృతదేహంతో పాటు అనంతబాబు, అతని భార్య కూడా ఉన్నారు. ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడైన ఎమ్మెల్సీ అనంతబాబు ఇప్పటికే జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకొచ్చి తిరుగుతున్నారు. ఆయన భార్య, రెండో నిందితురాలైన లక్ష్మీదుర్గను విచారణకు రావాలని పోలీసులు ఇదివరకే నోటీసులు జారీ చేయగా ఆమె హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకుని పరారైపోయారు.2022 మేలో జరిగిన ఈ కేసును వైఎస్సార్సీపీ పెద్దల ఒత్తిళ్లతో మొక్కుబడిగా విచారణ చేసి నిందితుల్ని కాపాడే ప్రయత్నం చేశారు. పోలీసుల దర్యాప్తు తీరుపై వైఎస్సార్సీపీ హయాంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు సీఎం, డీజీపీ వద్దకు వచ్చి తమ కుమారుడి కేసును పునర్విచారణ చేయాలని మొరపెట్టుకోవడంతో ప్రభుత్వం సిట్ వేసి దర్యాప్తు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో సక్రమంగా విచారణ జరగలేదని... తాజాగా సిట్ జరిపిన విచారణలో ఈ కేసు నిరూపణ అవ్వడానికి ఎక్కువ అవకాశాలు న్నాయని బాధితుల తరుపున వాదిస్తున్న ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు చెప్పారు.

# ఆర్ఎన్ఐ/పిఆర్జిఐ గుర్తింపు ఆధారంగా కార్డుల మంజూరు కోరిన టియూడబ్ల్యూజే



మరింత విస్తృత సమాచారాన్ని చేరవేయడం సాధ్యమవుతుందని అభిప్రాయపడింది. స్పెషల్ కమిషనర్ ప్రియాంక ఐఏఎస్, డిప్యూటీ డైరెక్టర్ జగన్ వినతిని సానుకూలంగా స్వీకరించి అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు టియూడబ్ల్యూజే ప్రతినిధులు తెలిపారు. అక్రిడెషన్ ప్రక్రియలో పారదర్శకత, సమానత్వం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నట్లు వెల్లడించారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు అక్రిడెషన్‌ల మంజూరులో సమాన అవకాశాలు కల్పించే దిశగా స్పందించిన సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ అధికారులకు టియూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే అధ్యక్షులు, తొలివార్త సంపాదకులు లింగాల నరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఓపెన్ ఫ్రేమ్ ఎడిటర్ కట్ట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వార్త సంధ్య సంపాదకులు సెగ్గెం కిరణ్ కుమార్, కోశాధికారి స్పెషల్ ఎడిషన్ సంపాదకులు ఎస్బిఎన్ చారి, జాయింట్ సెక్రటరీ నమస్తే మహాప్రభ ఎడిటర్ రాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ఆధారిత బోధన

**ప్రయోగాత్మకంగా అమలు**

**ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ట్యూటర్**

**ఐఐటీ మద్రాస్‌తో పాఠశాల విద్యాశాఖ ఒప్పందం 20న**

**ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ లెర్నింగ్ విధానం అమలు**

**ఉచితంగా సాంకేతిక సహాయం**



ప్రస్తుతం సాంకేతికత అందిస్తున్న సేవలు అన్ని ఇన్నీ కావు. విద్య, వైద్యం, ఆరోగ్యం, పారిశ్రామికి సహా అనేక రంగాల్లో ఎన్నడూ లేని విధంగా కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంతో సత్ఫలితాలు సాధ్యం అవుతున్నాయి. తాజాగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏఐ ట్యూటర్ విధానాన్ని తీసుకు వస్తోంది. ఈ డిజిటల్ లెర్నింగ్ విధానాన్ని ఐఐటీ మద్రాస్ రూపొందించింది.ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ట్యూటర్ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. దీనికి సంబంధించి దిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సదస్సు ఈనెల 20న ఐఐటీ మద్రాస్‌తో పాఠశాల విద్యాశాఖ ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ సాంకేతిక సహాయాన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఐఐటీ మద్రాస్ ఉచితంగా అందించనుంది. పాఠశాల విద్యాశాఖ వద్ద ఉన్న కంటెంట్‌ను ఐఐటీ మద్రాస్‌కు అందిస్తుంది.దీన్ని విద్యార్థుల డివైజెస్‌కు అక్కడి నుంచి పంపించనున్నారు. తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో కంటెంట్ ఉంటుంది. మొబైల్ యాప్, వెబ్, వాట్సప్ ఇంటర్ ఫేస్‌లలో పని చేస్తుంది. తద్వారా విద్యార్థులు నచ్చిన పాఠాన్ని నేర్చుకోవచ్చు. విద్యార్థి ఇంత వరకు నేర్చుకున్నారనేదాన్ని అక్కడే ప్రశ్నలు ఇస్తారు. వాటిని రాసిన సమాధానాల ఆధారంగా విద్యార్థి అభ్యసన సామర్థ్యాలను కూడా అంచనా వేస్తుంది.

ఏఐ ట్యూటర్ ఎలా పనిచేస్తుంది?

పాఠశాలల్లో స్వీయ లెర్నింగ్ సంస్కృతిని నిర్మిస్తుంది

పాఠ్యాంశాలకు అనుగుణంగా సంభాషణాత్మక బోధన

వాయిస్ లేదా టెక్స్ట్ ఆధారిత ఇంటరాక్షన్

విద్యార్థి గత సమాచారం ఆధారంగా సందర్భానుసారంగా సమాధానాలు

రెమిడియల్ (తాత్కాలిక పునశ్చరణ) కోచింగ్‌పై ఆధార పడడాన్ని తగ్గించడం

తరగతి అభ్యసనను పటిష్ఠం చేస్తుంది

వినియోగం, అభ్యాస ధోరణులపై డ్యాష్ బోర్డులు

పాఠ్యపుస్తకాలు, దీక్ష, ఎస్‌సీఈఆర్టీ, ఎన్‌సీఈఆర్టీ మెటీరియల్ వినియోగం

తప్పుదోవ పట్టించే సమాధానాలు లేకుండా నియంత్రణ

ప్రత్యేకంగా ట్యాబ్‌లు ఏర్పాటు : విద్యార్థులు వాళ్ల ఇంటి వద్ద ఉండే సెల్ ఫోన్లు, పాఠశాలల్లోని కంప్యూటర్ ల్యాబ్‌ల ద్వారా ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వినియోగించవచ్చు. కొన్ని పాఠశాలల్లో ప్రత్యేకంగా ట్యాబ్‌లు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా ఏఐ ట్యూటర్ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చు.

కృత్రిమమేధ నేడు సర్వవ్యాపి. దాంతో నేటి విద్యార్థులు చదువు ముగించుకున్నాక ఉపాధి నిమిత్తం ఏ రంగంలో ప్రవేశించినా కృత్రిమ మేధతోనే పని చేయాల్సి వస్తుంది. కాబట్టి పాఠశాల స్థాయిలోనే విద్యాసంస్థలు ఏఐను విద్యార్థులకు పరిచయం చేసి, దాన్ని బాధ్యతగా ఉపయోగించడాన్ని నేర్పించాలి.ప్రయోజనాలు ఇవే: విద్యాబోధనలో ఏఐ సహకారం తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలున్నాయి. పాఠాలను రివిజన్ చేసేటప్పుడు పెద్ద పెద్ద పాఠాలను కుదించి సారాంశాన్ని ఏఐ అందిస్తుంది. క్లిష్టమైన అంశాల మీద భిన్న కోణాల్లో విశ్లేషణలు కూడా చేస్తుంది. విద్యార్థులు సాధన చేయడానికి అపరిమితమైన ఎక్సర్ సైజులు తయారుచేసి ఇస్తుంది. తద్వారా పిల్లల ప్రగతిని అంచనా వేస్తుంది. విద్యార్థులకు ఉపాధ్యాయులకు మంచి సహాయ వ్యవస్థగా ఏఐ పని చేస్తుంది.అభివృద్ధి చెందిన ఏఐ వ్యవస్థలు విద్యార్థికి సంబంధించిన ఎన్నో అంశాలను పరిగణనలోకి తీసుకుని వెనకబడే అవకాశం ఉన్న పిల్లలను కూడా గుర్తించగలవు. అభ్యసనంలో ఎలాంటి అంతరాలు లేకుండా చూడగలవు. అలాగే టీచర్లకు బోధనకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడుతుంది. ఏయే అంశాల మీద ఎక్కువ శ్రద్ధ చూపాలి, ఏ తరహా బోధన విధానం ఎక్కువ ప్రభావం చూపుతోంది లాంటి విషయాలు విద్యార్థులకు తెలుస్తాయి.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు అనేవి పిల్లలు అందరిలో ఒకే స్థాయిలో ఉండవు. దాంతో కొందరు వెనకబడిపోవడం సహజం. ఆ లోటు ఏఐ ట్యూటర్‌తో భర్తీ చేయనున్నారు. అదేలా సాధ్యమంటే కొందరికి దృశ్యం, కొందరికి రంగులు, మరికొందరికి పాటలు ఇలా ఒక్కొక్కరికీ ఒక్కో పద్ధతిలో చెబితే త్వరగా అర్థం అవుతుంది. పిల్లలను చిన్న బుచ్చకుండా ఏఐ ఎన్నిసార్లు అయినా ఆయా విధానాల్లో బోధిస్తుంది. నేర్చుకోవడంలో పిల్లలకు సమస్యలుగా మారకముందే అవరోధాలను కనిపెట్టి పరిష్కరిస్తుంది.

# కుష్టు వ్యాధి బాధితుల మానవ హక్కులపై ఎన్హెచ్ఆర్సీ ప్రతినిధి పర్యటన



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19 (వార్త సంధ్య):** రంగా రెడ్డి జిల్లాలో కుష్టు వ్యాధి సోకిన వ్యక్తులకు సంబంధించిన మానవ హక్కులు, వారికి అందుతున్న వైద్య సేవలు, వివిధ ప్రభుత్వ పథకాల అమలును పరిశీలించేందుకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రతినిధి డా. ప్రదీప్తా కుమార్ నాయక్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు లేమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ముందుగా ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి తన పర్యటన



ఉద్దేశ్యాన్ని వివరించారు. కుష్టు వ్యాధి సోకిన వ్యక్తుల పట్ల ప్రేమ, సానుభూతితో వ్యవహరించడం అత్యంత అవసరమని, వారి మానవ హక్కుల పరిరక్షణకు ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సమాజంలో ఉన్న అపోహలను తొలగిస్తూ బాధితులకు గౌరవప్రదమైన వైద్యం, సేవలు అందించాల్సిన బాధ్యత ఆరోగ్య వ్యవస్థపై ఉందని ఆయన పేర్కొన్నారు. తరువాత కుష్టు వ్యాధి బాధితులను స్వయంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స, అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన కుష్టు వ్యాధిగ్రస్తుల రికార్డులను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. చికిత్స, మందుల సరఫరా, ఫాలోఅప్ సేవలు, పునరావాస చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో రాష్ట్ర లెప్రసి అధికారి డా. జాన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. లలితా దేవి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (లెప్రసి) డా. పాపా రావు, కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. గీతా, వైద్యాధికారులు డా. బాలమణి, డా. స్వరూప, జిల్లా పారా మెడికల్ అధికారి శ్రీమతి సులోచనతో పాటు పారా మెడికల్ అధికారులు, సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్ట్ చేతుల మీదుగా వన దుర్గా దేవి దేవాలయ 3వ వార్షికోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19 ( వార్త సంధ్య) :** గురువారం నాడు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి టీ.లో సంగీత, జిల్లా పరిపాలన అధికారి సునీల్ నాతని గార్లను మర్యాదపూర్వకంగా కలిసి వన దుర్గా దేవి అమ్మవారి దేవాలయ 3వ వార్షికోత్సవానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవాలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేసి, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి మరియు జిల్లా పరిపాలన అధికారి గార్లకు అధికారిక ఆహ్వాన పత్రాలను అందజేశారు.వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకను విజయవంతం చేయడానికి జిల్లా అధికారుల సహకారం కోరుతూ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఉగాదికి మరో డీఎస్సీ

**పాఠశాల విద్యాశాఖ కసరత్తు**

**మరో డీఎస్సీ ప్రకటించేందుకు సిద్ధమైన కూటమి ప్రభుత్వం**

**ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని ఇటీవల మంత్రి లోకేశ్ హామీ**

**లోకేశ్ హామీ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్‌కు కసరత్తు**

కూటమి ప్రభుత్వం మరో డీఎస్సీ ప్రకటించేందుకు సిద్ధమైంది. ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని ఇటీవల విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్‌కు ప్రణాళిక సిద్ధం చేసింది. తెలుగు సంవత్సరాది ఉగాది పండగ సందర్భంగా ఉపాధ్యాయ నియామకాలకు ప్రకటన విడుదల చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి ఖాళీల వివరాలను పాఠశాల విద్యాశాఖ సేకరించింది. అన్ని రకాల పోస్టులు కలిపి 3 వేల 600 వరకు ఉండే అవకాశం ఉండనుంది. ఇందుకుగానూ ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్లు, ఆదర్శ పాఠశాలలు, సంక్షేమ శాఖలకు చెందిన పాఠశాలల నుంచి ప్రాథమికంగా వివరాలు సేకరించారు.వీటి అన్నింటిలో కలిపి 1,200 వరకు ఖాళీలు రానున్నాయి. వీటితో పాటు ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీరాజ్, పురపాలక పాఠశాలల్లో 1,700 పోస్టులు ఉంటాయి. 700 వరకు ప్రత్యేక విద్యా పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. గతేడాది ఏప్రిల్‌లో 16,347 పోస్టులకు ప్రకటన ఇచ్చారు. వీటిలో 15,941 పోస్టులు మాత్రమే భర్తీ అయ్యాయి. కొన్ని పోస్టులకు రిజర్వేషన్ల అభ్యర్థులు లేకపోడం వల్ల అవి మిగిలి పోయాయి.సిలబస్‌లో ఎలాంటి మార్పు లేదు: ఉగాదికి ఇచ్చే డీఎస్సీ సిలబస్‌లో మార్పులు ఏవీ చేయడం లేదని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. గత సంవత్సరం డీఎస్సీకి ఇచ్చిన సిలబస్, మార్గదర్శకాలనే ఈసారి కూడా విద్యాశాఖ అమలు చేయనున్నారు. వాటిలో ఏ విధమైన మార్పులు, చేర్పులు చేయలేదు. ప్రత్యేక డీఎస్సీకి సంబంధించిన సిలబస్‌ను ఇప్పటికే సంబంధిత వెబ్‌సైట్‌లో అభ్యర్థులకు అందుబాటులో ఉంచారు. అన్ని పోస్టులకు కూడా ఇంగ్లీష్ భాషా ప్రావీణ్యం పరీక్ష, కంప్యూటర్ ప్రావీణ్యం పరీక్ష నిర్వహించాలని విద్యాశాఖ తొలుత భావించింది. కానీ వాటి నిర్వహణకు సమయం లేకపోవడం చేత ఈ ఆలోచనను వాయిదా వేశారు.



**ప్రత్యేక డీఎస్సీలో ఒప్పంద టీచర్లకు వెయిటేజీ?**

రాష్ట్రంలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు చదువుతున్న పాఠశాలల్లో ఒప్పంద ప్రాతిపదికన స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు పని చేస్తున్నారు. రాష్ట్రంలో వీరు సుమారు 2,600 మంది వరకు ఉన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారిలో అన్ని అర్హతలు కూడా ఉన్నప్పటికీ దాదాపు 800 మందికి మాత్రమే మినిమం టైం స్కేల్ అమలు చేయనున్నారు. 10 ఏళ్ల సర్వీసు, టెట్ లాంటి అర్హతలు నిర్ణయించారు. ఈ అర్హతలు సాధించిన వారికి మాత్రమే మినిమం టైం స్కేల్ అనేది అమలు చేయాలని భావిస్తున్నారు. పర్మినెంట్ ఉద్యోగం కోసం వీరూ డీఎస్సీ రాయాల్సి ఉంటుంది. ప్రత్యేక డీఎస్సీలో వీరికి వెయిటేజీ ఇవ్వడం పై అధికారులు ఇప్పటికే ఆలోచన చేస్తున్నారు.గతేడాది మంత్రి నారా లోకేశ్ తన పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, కళాశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి ఏటా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీకి ఇచ్చిన హామీని ప్రభుత్వం కట్టుబడి కొనసాగిస్తుందని వెల్లడించారు. గతేడాది నవంబర్ టెట్ నిర్వహించగా, 2026 జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్, మార్చిలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. టెట్, డీఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కావాలని అన్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరేలా ప్రణాళికను అమలు చేస్తామని వెల్లడించారు. అదనంగా స్పెషల్ డీఎస్సీ కూడా నిర్వహిస్తామని లోకేశ్ తెలిపారు.

# హైదరాబాద్ పాతబస్తీలో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా పాతబస్తీ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నేడు నిర్వహించే శోభాయాత్ర నేపథ్యంలో సాధారణ వాహనాల రాకపోకలను పలు మార్గాల్లో మళ్లించారు. ఈ ఆంక్షలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయని, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని నగర పోలీసులు సూచించారు.శోభాయాత్ర సాఫీగా సాగేందుకు, ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ఈ చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా పురానాపూల్, బహదూర్‌పురా, మదీనా, సిటీ కాలేజీ, జియాగూడ తదితర ప్రాంతాల్లో ఈ మళ్లింపులు ఉంటాయి. శంషాబాద్, అత్తాపూర్ నుంచి పురానాపూల్ వైపు వచ్చే ఆర్టీసీ బస్సులను అరాంఘర్ వద్ద చంద్రాయణగుట్ట వైపు మళ్లిస్తారు. అరాంఘర్ నుంచి బహదూర్‌పురా వైపు వచ్చే వాహనాలను కిషన్ బాగ్, కామటిపురా మీదుగా పంపిస్తారు.అదేవిధంగా మదీనా నుంచి బహదూర్‌పురా వెళ్లే వాహనాలను గుడ్‌విల్ కేఫ్ వద్ద పార్థీవాడ వైపు, సిటీ కాలేజీ నుంచి పురానాపూల్ వెళ్లే ట్రాఫిక్‌ను ఎంజే బ్రిడ్జ్ వైపు మళ్లిస్తున్నారు. జియాగూడ నుంచి వచ్చే వాహనాలను పురానాపూల్ ఎక్స్ రోడ్ వద్ద జుమెరాత్ బజార్ వైపు పంపిస్తారు. యాత్ర ప్రశాంతంగా జరిగేందుకు ప్రధాన కూడళ్లలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. డ్రోన్ కెమెరాల ద్వారా యాత్రను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



# నోట్లో పుండ్లు ఏర్పడి ఇబ్బందిగా ఉందా..?

అయితే ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..! నోట్లో పుండ్లు అనేవి సహజంగానే చాలా మందికి వస్తుంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. ఇవి కొందరికి పెదవులపై వస్తే కొందరికి లోపలి వైపు వస్తాయి. కొందరికి నోట్లో నాలుకపై, నాలుక చుట్టూ లేదా కింద భాగంలో కూడా వస్తాయి.

నోట్లో పుండ్లు అనేవి సహజంగానే చాలా మందికి వస్తుంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. ఇవి కొందరికి పెదవులపై వస్తే కొందరికి లోపలి వైపు వస్తాయి. కొందరికి నోట్లో నాలుకపై, నాలుక చుట్టూ లేదా కింద భాగంలో కూడా వస్తాయి. కొందరికి చిగుళ్ల వాపులు కూడా వస్తాయి. రక్తస్రావం కూడా జరుగుతుంది. ఏం తినాలన్నా, తాగాలన్నా చాలా ఇబ్బందిగా ఉంటుంది. అయితే నోట్లో పుండ్లు అనేవి అనేక కారణాల వల్ల వస్తుంటాయి. బాగా వేడిగా ఉన్న ఆహారాలను తిన్నప్పుడు లేదా తాగినప్పుడు నోట్లో పుండ్లు ఏర్పడుతాయి.అలాగే టూత్ బ్రష్‌ను బలంగా వాడినా, పడని టూత్ పేస్ట్‌ను వాడినా, పోషకాహార లోపం ఉన్నా, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉన్నా, హార్మోన్ సమస్యల కారణంగా, పలు రకాల మందులను వాడడం వల్ల కూడా నోట్లో పుండ్లు ఏర్పడుతాయి. అయితే కొన్ని రకాల చిట్కాలను పాటిస్తే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఉప్పు నీళ్లు..**

ఉప్పు నీటిని నోట్లో పోసుకుని పుక్కిలించడం వల్ల నోట్లో ఉన్న పుండ్ల సమస్య నుంచి బయట పడవచ్చు. ఉప్పు నీటిలో యాంటీ సెప్టిక్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీంతో నోట్లోని పుండ్లు నయమవుతాయి. 1 టీస్పూన్ ఉప్పును ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో వేసి బాగా కలిపి ఆ నీళ్లను నోట్లో పోసుకుని 30 సెకన్ల నుంచి 1 నిమిషం పాటు బాగా పుక్కిలించాలి. ఇలా రోజుకు 3 నుంచి 4 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది. తేనెలో సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో పుండ్లను తగ్గిస్తాయి. నోట్లో ఉండే నొప్పి నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. తేనెను కొద్దిగా తీసుకుని నోట్లో పుండ్లు ఉన్న చోట నేరుగా రాయవచ్చు. ఇలా రోజుకు 2 నుంచి 3 సార్లు చేస్తుండాలి. దీంతో నోట్లోని పుండ్లు తగ్గిపోతాయి.


**కొబ్బరినూనె..**

నోట్లోని పుండ్లను తగ్గించేందుకు కొబ్బరినూనె కూడా పనిచేస్తుంది. ఇందులో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల నోట్లో ఉండే వాపులను తగ్గిస్తుంది. నోరు, నాలుకకు సంరక్షణ పొరగా నిలుస్తుంది. నోటి అల్సర్లను తగ్గిస్తుంది. కొద్దిగా కొబ్బరినూనెను తీసుకుని నోట్లో పుండ్లు ఉన్న చోట నేరుగా రాయాలి. రోజులో ఇలా మీకు వీలున్నన్ని సార్లు చేయాలి. దీంతో పుండ్లు తగ్గిపోతాయి. ఈ పుండ్లను తగ్గించేందుకు బేకింగ్ సోడాపేస్ట్ కూడా పనిచేస్తుంది. బేకింగ్ సోడా వల్ల నోట్లో అధికంగా ఉండే యాసిడ్ల ప్రభావం తగ్గుతుంది. దీంతో నోట్లోని పుండ్లు తగ్గిపోతాయి. ఇందుకు గాను కొద్ది మొత్తంలో బేకింగ్ సోడాను తీసుకుని కొన్ని చుక్కల నీటితో కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని నోట్లో ఉండే పుండ్లపై రాయాలి. కాసేపు అయ్యాక నోట్లో నీళ్లు పోసుకుని కడిగేయాలి. ఇలా రోజూ చేస్తున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది.

**కలబంద గుజ్జు..**

కలబంద గుజ్జులో సహజసిద్ధమైన యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఏర్పడే అల్సర్లను తగ్గిస్తాయి. కలబంద గుజ్జును కొద్దిగా తీసుకుని నోట్లో అల్సర్లపై నేరుగా రాయాలి. కాసేపు అయ్యాక నోట్లో నీళ్లు పోసుకుని పుక్కిలించి ఉమ్మేయాలి. ఇలా రోజుకు 3 నుంచి 4 సార్లు చేయాలి. దీని వల్ల నోట్లో ఉండే నొప్పి, అల్సర్లు తగ్గిపోతాయి. సాధారణంగా ఇలాంటి చిట్కాలను పాటిస్తే 3 లేదా 4 రోజుల్లో ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. కానీ వారం రోజులు దాటినా కూడా ఈ సమస్య తగ్గడం లేదంటే అప్పుడు చాలా బలమైన కారణం ఉండి ఉంటుందని అర్థం చేసుకోవాలి. దీనికి గాను డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. వారు అన్ని విధాలుగా పరిశీలించి సమస్యను గుర్తించి అందుకు తగిన విధంగా చికిత్సను అందిస్తారు. దీంతో నోట్లోని పుండ్లు తగ్గిపోతాయి.

# లివర్‌ను ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాల్సిందే



లివర్ క్లీన్ అవ్వాలంటే వీటిని తీసుకోవాలి..! మన శరీరంలో అంతర్గతంగా ఉండే అవయవాల్లో అతి పెద్ద అవయవం లివర్. ఇది మన శరీరంలో సుమారుగా 500కు పైగా విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపించడం లివర్ ముఖ్యమైన పనుల్లో ఒకటి. మన శరీరంలో అంతర్గతంగా ఉండే అవయవాల్లో అతి పెద్ద అవయవం లివర్. ఇది మన శరీరంలో సుమారుగా 500కు పైగా విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపించడం లివర్ ముఖ్యమైన పనుల్లో ఒకటి. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, తాగే పానీయాలు, పలు ఇతర కారణాల వల్ల లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది. లివర్ పనితీరు మందగిస్తుంది. దీంతో లివర్ చేసే పనులను సక్రమంగా నిర్వహించలేకపోతుంది. దీని వల్ల అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతుంటాయి. ఇలా జరగకుండా ఉండాలంటే లివర్‌ను ఎప్పటికప్పుడు ఆరోగ్యంగా ఉంచుకోవాలి. అందుకు గాను లివర్‌ను క్లీన్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికి పలు ఆహార పదార్థాలు ఉపయోగపడతాయి. వీటిని తినడం వల్ల లివర్ క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటుంది. ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.

**వెల్లుల్లి..**

మనం వెల్లుల్లిని తరచూ వంటల్లో ఉపయోగిస్తుంటాం. వెల్లుల్లిలో అల్లిసిన్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లో పలు రకాల ఎంజైమ్‌లు యాక్టివేట్ అయ్యేలా చేస్తాయి. ఇవి లివర్‌లో ఉండే వ్యర్థాలతోపాటు శరీరంలోని వ్యర్థాలను సులభంగా బయటకు పంపుతాయి. దీంతో లివర్ క్లీన్ అవుతుంది. రోజూ ఉదయాన్నే పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. బ్రోకలీ, కాలిఫ్లవర్, క్యాబేజీ వంటి కూరగాయల్లో పలు సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లో ఉండే వ్యర్థాలను బయటకు పంపే ఎంజైమ్‌లను తయారు చేస్తాయి. అందువల్ల ఈ కూరగాయలను తింటుంటే మేలు జరుగుతుంది. దీని వల్ల శరీరంలోని వ్యర్థాలు సైతం సులభంగా బయటకు వెళ్లిపోతాయి.

**ఆకుకూరలు..**

పాలకూర వంటి ఆకుకూరల్లో క్లోరోఫిల్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. ఇది లివర్‌తోపాటు రక్తంలో ఉండే వ్యర్థాలను బయటకు పంపించడంలో ఎంతో మెరుగ్గా పనిచేస్తుంది. టాక్సిన్ల వల్ల శరీరానికి నష్టం జరగకుండా చూస్తుంది. కనుక ఆకుకూరలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. దీని వల్ల లివర్ డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. పసుపును కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. అయితే వంటలలో వేసే పసుపు మన శరీరానికి చాలా స్వల్ప మోతాదులో లభిస్తుంది. కనుక దీన్ని నేరుగా అందేలా చూసుకోవాలి. అందుకు గాను గోరు వెచ్చని పాలలో లేదా నీటిలో కాస్త పసుపు కలిపి తాగాల్సి ఉంటుంది. ఇక పసుపులో ఉండే కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది. ఇది లివర్ కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది.

**సిట్రస్ ఫలాలు..**

సిట్రస్ ఫలాలైన నిమ్మ, మోసంబి, నారింజ వంటి పండ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లో ఎంజైమ్ లు యాక్టివేట్ అయ్యేలా చేస్తాయి. దీని వల్ల ఈ ఎంజైమ్‌లు లివర్ లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్ క్లీన్ అయ్యేలా చేస్తాయి. దీంతోపాటు శరీరంలోని టాక్సిన్లు సైతం బయటకు పోతాయి. ఆరోగ్యంగా ఉంటారు. అలాగే వాల్ నట్స్‌ను తింటున్నా లివర్ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. వాల్ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి లివర్‌ను క్లీన్ చేయడంలో ఎంతో సహాయం చేస్తాయి. వాల్ నట్స్‌లో ఉండే ఆర్జినైన్, గ్లూటాథియోన్ అనే సమ్మేళనాలు లివర్ కణాలను రక్షిస్తాయి. దీంతో లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ 2 కప్పుల గ్రీన్ టీని సేవిస్తున్నా కూడా లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. గ్రీన్ టీలో కాటెకిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి లివర్ కణాలను రక్షిస్తాయి. లివర్ శుభ్రం అయ్యేలా చేస్తాయి. కనుక గ్రీన్ టీని సేవిస్తుంటే ఉపయోగం ఉంటుంది. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల లివర్‌ను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# ఊపిరితిత్తుల క్యాన్సర్‌పై కొత్త అస్త్రం

**ఆశలు రేపుతున్న చైనా ఔషధం**


**ప్రమాదకరమైన స్మాల్-సెల్ లంగ్ క్యాన్సర్‌కు సరికొత్త చికిత్స**

**చైనా పరిశోధకుల ఆధ్వర్యంలో 4849 ఔషధంపై తొలి ప్రయోగాలు**

**దాదాపు 60 శాతం మందిలో వ్యాధిపై సానుకూల స్పందన**

**90 శాతానికి పైగా రోగులలో వ్యాధిని నియంత్రించినట్లు వెల్లడి**

**దుష్ప్రభావాలు కూడా తక్కువగానే ఉన్నట్టు తెలిపిన నిపుణులు**



ప్రమాదకరమైన ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు ఆశలు రేకెత్తించే ఓ కొత్త అధ్యయనం వెలుగులోకి వచ్చింది. అత్యంత వేగంగా వ్యాపించే స్మాల్-సెల్ లంగ్ క్యాన్సర్ చికిత్స కోసం చైనా పరిశోధకులు అభివృద్ధి చేసిన ఓ కొత్త యాంటీబాడీ ఔషధం తొలి దశ క్లినికల్ ట్రయల్స్‌లోనే అద్భుతమైన ఫలితాలను కనబరిచింది. ఈ వ్యాధికి పరిమిత చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఈ కొత్త ఆవిష్కరణ వైద్య ప్రపంచంలో సరికొత్త ఆశలను నింపుతోంది.చైనాలోని షాన్‌డాంగ్ ఫస్ట్ మెడికల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ లిన్లిన్ వాంగ్ నేతృత్వంలోని బృందం ఈ పరిశోధన నిర్వహించింది. 4849 అనే ఈ యాంటీబాడీ-డ్రగ్ కాంజుగేట్‌ను మొత్తం 54 మంది రోగులపై ప్రయోగించారు. క్యాన్సర్ కణాలపై ఉండే డీఎల్ఎల్3 అనే ప్రొటీన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ ఔషధాన్ని రూపొందించారు. పరిశీలనకు అర్హులైన 42 మంది రోగులలో ఈ ఔషధం దాదాపు 59.5 శాతం మందిలో క్యాన్సర్‌పై సానుకూలంగా స్పందించింది. అంతేకాకుండా, 90.5 శాతం మందిలో వ్యాధిని విజయవంతంగా నియంత్రించినట్లు పరిశోధకులు గుర్తించారు.ఈ అధ్యయనం ప్రకారం 2.4 మోతాదు తీసుకున్న రోగులలో స్పందన రేటు ఏకంగా 77.8 శాతంగా నమోదు కావడం గమనార్హం. ఈ ఔషధం వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు కూడా నియంత్రించగలిగే స్థాయిలోనే ఉన్నాయని పరిశోధకులు తెలిపారు. తెల్ల రక్త కణాల సంఖ్య తగ్గడం, రక్తహీనత, వికారం వంటి సాధారణ సమస్యలు కనిపించినప్పటికీ, వీటి కారణంగా ఎవరూ చికిత్సను మధ్యలో ఆపలేదని లేదా ప్రాణాపాయం కలగలేదని స్పష్టం చేశారు.ఈ ప్రోత్సాహకరమైన ఫలితాలను ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ లంగ్ క్యాన్సర్ 2025 ప్రపంచ సదస్సులో ప్రజెంట్ చేశారు. "ఈ ప్రాథమిక ఫలితాలు మాకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నాయి. డీఎల్ఎల్3 పాజిటివ్ స్మాల్-సెల్ లంగ్ క్యాన్సర్ రోగులకు మంచి చికిత్సా విధానంగా మారే అవకాశం ఉంది" అని డాక్టర్ వాంగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఫేజ్ 2 ప్రయోగాలకు అవసరమైన మోతాదును నిర్ధారించే పనిలో ఉన్నామని, త్వరలోనే దీనిపై మరింత స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు.

# క్యాన్సర్‌ను ఎదుర్కొనే టీకాను అభివృద్ధి చేసిన రష్యా

**ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీ ఆధారంగా 'ఎంటర్‌మిక్స్' టీకా తయారీ**

**క్యాన్సర్ కణితుల పెరుగుదలను 80 శాతం వరకు తగ్గించినట్టు వెల్లడి**

**తొలుత పెద్దప్రేగు క్యాన్సర్‌పై ప్రధానంగా దృష్టి**

**మెదడు, చర్మ క్యాన్సర్లకు కూడా టీకాలపై పరిశోధనలు**




ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారి చికిత్సలో సరికొత్త ఆశలు రేకెత్తిస్తూ రష్యా శాస్త్రవేత్తలు కీలక ముందడుగు వేశారు. క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు ఒక సరికొత్త వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశామని, అది ప్రస్తుతం వాడుకకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. రష్యాకు చెందిన ఫెడరల్ మెడికల్ అండ్ బయోలాజికల్ ఏజెన్సీ (ఎఫ్ఎంబీఏ) ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది.'ఎంటర్‌మిక్స్' అని పేరు పెట్టిన ఈ వ్యాక్సిన్‌పై ఏళ్ల తరబడి పరిశోధనలు నిర్వహించినట్టు ఎఫ్ఎంబీఏ అధిపతి వెరోనికా స్క్వోర్ట్సోవా తెలిపారు. మూడేళ్ల పాటు జరిపిన ప్రీ-క్లినికల్ ప్రయోగాల్లో ఈ టీకా అద్భుతమైన ఫలితాలను ఇచ్చినట్టు ఆమె వివరించారు. ఈ వ్యాక్సిన్ అత్యంత సురక్షితమని, ఎంతో సమర్థవంతంగా పనిచేసిందని చెప్పారు. కొన్ని రకాల క్యాన్సర్లలో కణితుల పెరుగుదలను 60 శాతం నుంచి 80 శాతం వరకు తగ్గించిందని, ప్రయోగాలకు గురైన జీవుల మనుగడ రేటు కూడా గణనీయంగా మెరుగుపడిందని ఆమె పేర్కొన్నారు.కరోనా మహమ్మారి సమయంలో కొన్ని వ్యాక్సిన్లలో ఉపయోగించిన ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీనే ఈ క్యాన్సర్ టీకాలోనూ వినియోగించడం గమనార్హం. ఈ టెక్నాలజీ ద్వారా శరీరంలోని కణాలకు క్యాన్సర్ కణాలపై దాడి చేసేలా రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపించే ప్రోటీన్లను తయారు చేసేలా శిక్షణ ఇస్తారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్‌ను తొలుత పెద్దప్రేగు క్యాన్సర్ చికిత్స కోసం అందుబాటులోకి తీసుకురానున్నారు. దీనితో పాటు వేగంగా వ్యాపించే మెదడు క్యాన్సర్ (గ్లయోబ్లాస్టోమా), కంటి క్యాన్సర్ సహా కొన్ని రకాల చర్మ క్యాన్సర్లకు (మెలనోమా) కూడా వ్యాక్సిన్లను అభివృద్ధి చేసే పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.

# జలుబు త్వరగా తగ్గాలంటే...




ఆఫీసులకు వెళ్ళేటప్పుడు, ఆఫీసుల నుండి ఇళ్ళకు వచ్చేటప్పుడు వర్షాలు సడెన్ గా దాడి చేస్తున్నాయి. దానివల్ల తడవకుండా గమ్యం చేరుకోవడం కష్టమే. కొద్దిగా తడిచినా, వెంటనే జలుబు పట్టేస్తుంది. జలుబు రావడానికి ఎక్కువ సమయం అక్కర్లేదు గానీ, తగ్గడానికి మాత్రం చాలా టైం తీసుకుంటుంది. అంత తేలికగా వదలదు. జలుబు రాకుండా, లేదా త్వరగా వదిలేందుకు కొన్ని జాగ్రత్తలు, చిట్కాలు పాటిస్తే త్వరగా ఉపశమనం పొందొచ్చు.చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి, ఏ తిండి పదార్థాన్ని వస్తువులను తాకినా అదే చేత్తో ముక్కు తుడుచుకోవడం వల్ల జలుబు తీవ్రత అధికమవుతుంది. గుంపులలో, లేదా దుమ్ము, ధూళి వాతావరణం, లేదా ఏసీలో ఉండడం వల్ల కూడా జలుబు తీవ్రమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మామూలు నీళ్ళు, చల్లటి నీళ్ళ కంటే, గోరు వెచ్చని నీళ్లు తాగడం మంచిది. జలుబు వల్ల ఏర్పడిన గొంతు గరగర, చిరాకు కాస్త ఉపశమిస్తుంది.ఏసీలో, లేదా చల్లని వాతావరణంలో తప్పనిసరిగా ఉండవలసి వస్తే మాస్క్ వాడడం మంచిది. దానివల్ల దగ్గు, తుమ్ము సమయంలో మనద్వారా జలుబు వ్యాప్తి తగ్గుతుంది. మనకు కూడా ఆల్రెడీ ఉన్న జలుబుకి తోడు బయటి నుంచి వచ్చి నేరుగా ముక్కుపుటాల్లోకి వెళ్ళే గాలి తీవ్రత చిరాకు కలిగిస్తుంది. మనం ఉండే పరిసరాల్లో గాలి బాగా వచ్చేలా ఉండాలి. తలుపులు, కిటికీలు మూసేసి, ఫ్యాన్లు ఆఫ్ చేసి ఉండొద్దు.జ్వరం వచ్చినప్పటి లాగా నోరు చేదుగా ఉండకపోయినా, ఏదీ తినాలనిపించక, ఏది చూసినా వెగటుగా అనిపిస్తుంది జలుబు వల్ల. అందుకని, వేపుళ్ళు, జంక్ ఫుడ్ లాంటి వాటి జోలికి అస్సలు పోవద్దు. చక్కటి ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. ఉదాహరణకు విటమిన్ సి (నారింజ, ఉసిరి), ప్రోటీన్లు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. అన్నిటికన్న ముఖ్యమైనది, శరీరానికి తగినంత విశ్రాంతినివ్వాలి. అప్పుడే శరీరం వైరస్‌తో పోరాడటానికి శక్తి పొందుతుంది. అప్పుడప్పుడు వేడి ఆవిరి పీల్చడం ఉపశమనం కలిగిస్తుంది. వేడి నీటిలో కాస్త ఉప్పు వేసి గొంతులో దాకా పోనిచ్చి బయటికి వదిలేయాలి. దాని ద్వారా జలుబు వల్ల గొంతులో కలిగే అనీజీనెస్ తగ్గుతుంది.

**చల్లటి పదార్థాలు, ఐస్ క్రీమ్, గ్యాస్ డ్రింక్స్ జోలికి అస్సలు పోవద్దు**

త్వరగా జలుబు తగ్గాలని చాలామంది చేసే పెద్ద పొరపాటు, యాంటి బయాటిక్స్ వాడడం. దాని ద్వారా తాత్కాలిక ఉపశమనం కలిగించినా, తరచుగా యాంటి బయాటిక్స్ వాడడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలుగుతాయో చెప్పలేం. అందువల్ల డాక్టర్ సలహా లేకుండా యాంటీబయోటిక్స్ వాడకూడదు.

# దేశంలో ఎవరెందుకు చనిపోతున్నారో తెలుసా..



హృదయ సంబంధిత వ్యాధుల వల్లే దేశంలో ఎక్కువ మంది చనిపోతున్నారని మీకు తెలుసా..? దాదాపు 31 శాతం మరణాలకు ఇవే ప్రధాన కారణమట. భారత రిజిస్ట్రార్ జనరల్ ఆధ్వర్యంలోని హృదయ సంబంధిత వ్యాధుల వల్లే దేశంలో ఎక్కువ మంది చనిపోతున్నారని మీకు తెలుసా..? దాదాపు 31 శాతం మరణాలకు ఇవే ప్రధాన కారణమట. భారత రిజిస్ట్రార్ జనరల్ ఆధ్వర్యంలోని మోడల్ రిజిస్ట్రేషన్ సర్వే సమర్పించిన తాజా డేటా ప్రకారం పలు ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. మరణ కారణాలపై వచ్చిన తాజా నివేదిక(2021-2023)లో దేశంలో అధిక మరణాలకు నాన్-కమ్యూనికబుల్ వ్యాధులు ప్రధాన కారణాలని తెలిపింది. మొత్తం మరణాలలో 56.7 శాతం వీటివల్లే సంభవిస్తున్నాయని వెల్లడించింది.సంక్రమిత, ప్రసూతి, పెరినాటల్, పోషకాహారలోపం వల్ల 23.4 శాతం మరణాలు కలుగుతున్నాయని సదరు నివేదిక చెబుతోంది. 2020-2022 కాలంలో సంబంధిత మరణాలు వరుసగా 55.7 శాతం, 24.0 శాతంగా ఉన్నాయని తెలిపింది.హృదయ సంబంధ వ్యాధులే అధిక మరణాలకి ప్రధాన కారణంగా ఉన్నాయని చెప్పిన నివేదిక.. దాదాపు 31 శాతం మంది ఈ కారణంగా చనిపోతే, తరువాత 9.3 శాతం మంది శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, 6.4 శాతం మంది ప్రాణాంతక, ఇతర నియోప్లాజమ్‌లు, 5.7 శాతం మంది శ్వాసకోశ వ్యాధులు కారణంగా ప్రాణాలు కోల్పోయారని చెప్పింది.29-30 ఏళ్ల వయస్కులు.. వాళ్ల జీవనశైలి కారణంగా హృదయ సంబంధ వ్యాధులకు గురై చనిపోతున్నారని సదరు నివేదిక చెబుతోంది. ఇక, 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల వారిలో మరణానికి అత్యంత సాధారణ కారణం ఆత్మహత్యలు.. తదితరాలని పేర్కొంది.ఇక, ఈ నివేదిక ప్రకారం మరణాలకి ఇతర కారణాలలో జీర్ణకోశ వ్యాధులు 5.3 శాతం, జ్వరాల కారణంగా 4.9 శాతం, ప్రమాదాల బారినపడి 3.7 శాతం, డయాబెటిస్ మెల్లిటస్ కారణంగా 3.5 శాతం, జెనిటూరినరీ వ్యాధుల కారణంగా 3.0 శాతం మంది చనిపోతున్నట్టు సదరు నివేదిక వెల్లడించింది. 10.5 శాతం మరణాలు వృద్ధాప్యం(70 ఏళ్లు, లేదా అంతకంటే ఎక్కువ) కారణంగా సంభవిస్తున్నాయని సదరు నివేదికలు చెబుతున్నాయి.

# ఏఐలో అదానీ గ్రూప్ భారీ పెట్టుబడులు

**100 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ల ఏర్పాటు**

**దేశంలో ఏఐ అవసరాలకు తగిన విద్యుత్ అందించేందుకు అదానీ గ్రూప్ పెట్టుబడులు**

**గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫ్లిప్‌కార్ట్ డేటా సెంటర్లతో ఎంఓయూలు**




పునరుత్పాదక ఇంధనంతో నడిచే హైపర్‌స్కేల్ ఏఐ డేటా సెంటర్లను అభివృద్ధి చేసేందుకు 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు అదానీ గ్రూప్ ప్రకటించింది. 2035 నాటికి అవి అందుబాటులోకి వస్తాయని మంగళవారం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సర్వర్ల తయారీ, క్లౌడ్ ప్లాట్‌ఫామ్ సహా ఇతర అనుబంధ రంగాల్లో మరో 150 బిలియన్ డాలర్ల అదనపు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని పేర్కొంది.

**ఏఐ యుగంలో భారత్ నాయకత్వం వహిస్తుంది!**

ప్రస్తుతం ప్రపంచం ఇంటెలిజెన్స్ విప్లవంలోకి అడుగుపెడుతోందని అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. ఇంధనం, కంప్యూటింగ్ మధ్య సమతుల్యతను సాధించిన దేశాలే రాబోయే దశాబ్దాన్ని శాసిస్తాయని తెలిపారు. ఈ విషయంలో నాయకత్వం వహించడానికి భారత్ సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఏఐ యుగంలో భారత్ కేవలం వినియోగదారుగా మాత్రమే మిగిలిపోదని సృష్టికర్తలుగా, ఇంటెలిజెన్స్ ఎగుమతిదారులుగా ఉంటుందని విశ్వాసం వ్యక్తంచేశారు. అందులో భాగస్వామ్యం కావడం తమకు గర్వకారణమని అదానీ తెలిపారు.

**5 గిగావాట్‌ల కెపాసిటీ సాధించేందుకు**

ప్రస్తుతం అదానీ సంస్థకు 2 గిగావాట్ సామర్థ్యంతో కూడిన డేటా సెంటర్లు ఉండగా, దానికి ఐదు గిగావాట్లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకొంది. అందులో భాగంగా విశాఖపట్నంలో గిగావాట్ సామర్థ్యంతో ఏటా డేటా సెంటర్‌ను నెలకొల్పడానికి గూగుల్‌తో అదానీ గ్రూప్ ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్, పుణెలో డేటా సెంటర్ల ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా దేశంలో దాదాపు 250 బిలియన్ డాలర్ల విలువైన ఏఐ ఎకోసిస్టమ్ ఏర్పడుతుందని అంచనా. దీంతో సర్వర్ తయారీ, క్లౌడ్ ప్లాట్‌ఫామ్‌లు, ఇతర అనుబంధ రంగాల్లో 150 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించే అవకాశముందని అదానీ గ్రూప్ తెలిపింది. భారతదేశం అంతటా 250 బిలియన్ డాలర్ల మౌలిక సదుపాయాల పెట్టుబడులను ఆకర్షించే వీలుందని వివరించింది.

**దేశీయ తయారీకి పెద్దపీట**

గ్లోబల్ సప్లై చైన్‌పై ఆధారపడటం తగ్గించేందుకు ట్రాన్స్‌ఫార్మర్లు, పవర్ ఎలక్ట్రానిక్స్, గ్రిడ్ సిస్టమ్స్, థర్మల్ మేనేజ్మెంట్ సొల్యూషన్స్‌ను భారత్‌లోనే తయారు చేయాలని అదానీ గ్రూప్ నిర్ణయించింది. ఇందులో భాగంగా మౌలిక సదుపాయాలే కాకుండా, విద్యా సంస్థలతో కలిసి ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ కరికులమ్, అప్లైడ్ ఏఐ రీసెర్చ్ ల్యాబ్స్, నేషనల్ ఫెలోషిప్ ప్రోగ్రామ్‌లను అదానీ గ్రూప్ ప్రారంభించనుంది. తద్వారా దేశంలోని ఏఐ స్టార్టప్‌లకు, పరిశోధకులకు హై-పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ వనరులు అందుబాటులోకి వస్తాయి. కృత్రిమ మేధ రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి అదానీ గ్రూప్ వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించింది. అప్లికేషన్స్, మోడల్స్, చిప్స్, డేటా సెంటర్లు, ఎనర్జీ ఈ అయిదు ప్రధాన రంగాల్లో భాగస్వామ్యాలను ఏర్పరుచుకుంటూ భారతదేశ లక్ష్యానికి ముందుకు సాగుతోంది. వీటి ద్వారా భారత్ ఏఐ రంగంలో వినియోగదారునిగా కాకుండా, ప్రపంచానికే సేవలను అందించే స్థాయికి ఎదగాలని అదానీ గ్రూప్ లక్ష్యంగా పెట్టుకుంది.

# ఏఐ మార్కెట్లో సంచలనం

**భారత్‌లో టీసీఎస్‌తో జత కట్టిన**



భారత ఐటీ రంగ దిగ్గజం డేటా సెంటర్ వ్యాపారంలోకి ప్రవేశించిన సంగతి విదితమే. అయితే ఆదిలోనే సంచలన విషయం సాధించింది. కంపెనీ తొలి కస్టమర్ గా ప్రపంచ ప్రఖ్యాత దిగ్గజం అవతరించింది. తాజాగా టీసీఎస్ కంపెనీ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం కేవలం రంగం కోసం మాత్రమే కాకుండా.. క్లౌడ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో భారతదేశాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్ళే పరిణామంగా పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. మొదటి దశలో 100 మెగావాట్స్ సామర్థ్యమున్న డేటా సెంటర్ వాడకానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ స్టార్గేట్ పేరిట ప్రపంచవ్యాప్తంగా అమలవుతుంది, దీని మొత్తం విలువ సుమారు 500 బిలియన్ డాలర్లుగా ఉండబోతోంది. గత సంవత్సరంలో, భారతదేశంలో 1 గిగా వాట్ సామర్థ్యమున్న సిద్ధమైన డేటా సెంటర్ నిర్మాణానికి 7 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్రణాళిక చేసుకుంది. ఈ ప్రాజెక్ట్‌లో తొలి పెద్ద కస్టమర్‌గా నిలిచింది. ప్రస్తుతం, భారతదేశంలో క్లౌడ్, డేటా సెంటర్ రంగంలో భారీ పెట్టుబడులు జరుగుతున్నాయి. గ్లోబల్ స్థాయిలో వంటి దిగ్గజ సంస్థలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై విస్తృత పెట్టుబడులు చేస్తున్నారు. భారత కంపెనీలు కూడా వంటి పెద్ద సంస్థలతో కలిసి ఈ పోటీలో ముందుకు తీసుకెళ్తున్నాయి. భారత సముద్ర గర్భాన్ని టార్గెట్ చేసిన గూగుల్..ఏకంగా వైజాగ్ నుంచే స్కెచ్.. కొత్తగా అమెరికా-భారత్ కనెక్ట్.. ఈ భాగస్వామ్యం మరో ముఖ్య అంశంగా తన సంస్థల్లో ప్రవేశపెట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇది ఇప్పటికే ఉన్న ఉద్యోగులకు ఆధారిత సామర్థ్యాన్ని అందిస్తుంది. ద్వారా భారతదేశంలో మరింత విస్తరించబడుతుందని.. ఇప్పటికే సుమారు వారంలో ఉపయోగించే యూజర్ల సంఖ్య కోటికి పైగా ఉన్నట్లు తెలిపింది. ఈ వ్యవస్థ ద్వారా భారత రంగానికి, ఉద్యోగుల ప్రొడక్టివిటీకి, వినియోగం పెంపుకు గట్టి సహాయకారిగా మారనుంది. టాటా మరియు భాగస్వామ్యం ద్వారా భారత్ ప్రపంచ స్థాయిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హబ్గా ఎదగడానికి దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మొదటి దశలో 100 మెగా వాట్ల సామర్థ్యంతో ప్రారంభమయ్యే డేటా సెంటర్, తరువాత అవసరానికి అనుగుణంగా 1 గిగావాట్ వరకు విస్తరించబడుతుంది. ఇది భారత యువ టాలెంట్, డేటా మరియు సేవలకు గ్లోబల్ మార్కెట్లో అగ్రస్థానం సాధించడానికి గొప్ప అవకాశం. ుజూ, టాటా గ్రూప్ మొత్తం సంస్థల్లో ఆధారిత టెక్నాలజీని విస్తరించడం ద్వారా భారత పరిశ్రమ మరియు ఉద్యోగులకు కొత్త అవకాశాలను తెస్తుంది. ఈ భాగస్వామ్యం కేవలం డేటా సెంటర్ రంగంలో పెట్టుబడిని మాత్రమే సూచించదు, భారతదేశం యొక్క గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హబ్‌గా మారే అవకాశాన్ని కూడా అందిస్తుంది. టాటా డేటా సెంటర్ వ్యాపారం వంటి ప్రముఖ సంస్థలతో పని చేయడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని గ్లోబల్ ఒప్పందాలను సులభతరం చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ భారతదేశంలో ఆధారిత సేవల వృద్ధికి, ఉద్యోగుల సామర్థ్య పెంపుకు, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి ప్రధాన దోహదపడనుంది.

# స్టాక్ మార్కెట్ భారీగా క్రాష్

**బంగారం, వెండి కొనేందుకు పరిగెడుతున్న ఇన్వెస్టర్లు.. కారణం ఏంటంటే**



భారతీయ ఈక్విటీ మార్కెట్ ప్రస్తుతం అత్యంత కఠినమైన దశను ఎదుర్కొంటోందని ప్రముఖ ఫిన్‌ఫ్లూయెన్సర్, విజ్డమ్ హాచ్ వ్యవస్థాపకుడు అక్షత్ శ్రీవాస్తవ వ్యాఖ్యానించారు. స్టాక్ మార్కెట్‌లో కొనసాగుతున్న అస్థిరత కారణంగా.. చాలా మంది భారతీయ పెట్టుబడిదారులు ఈక్విటీ పెట్టుబడులను తగ్గించి లేదా పూర్తిగా విడిచిపెట్టి, బంగారం వంటి సురక్షిత పెట్టుబడుల వైపు మళు ్లతున్నారని ఆయన చెప్పారు. ఇది తాత్కాలికంగా మనశ్శాంతిని ఇస్తున్నప్పటికీ.. దీర్ఘకాలంలో భారతీయ పెట్టుబడులకు ఇది మంచిది కాదని ఆయన హెచ్చరించారు. భారతీయ ఈక్విటీ మార్కెట్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న దశ.. గతంలో చూసిన అత్యంత క్రూరమైన దశలలో ఒకటిగా మారుతోందని శ్రీవాస్తవ తెలిపారు. రోజువారీ మార్కెట్ ఒడిదుడుకులు, షేర్ ధరల పతనం కారణంగా పెట్టుబడిదారుల్లో భయం పెరిగిందని, అందుకే చాలామంది ఈక్విటీలను వదిలిపెట్టి బంగారం వైపు అడుగులు వేస్తున్నారని ఆయన వివరించారు. ఈ పెట్టుబడిదారుల రాబడులు ప్రస్తుతం ఈక్విటీ పెట్టుబడిదారుల కంటే మెరుగ్గా ఉన్నాయని కూడా ఆయన చెప్పారు. ప్రత్యేకంగా +శీశ్రీస లేదా భూమి వంటి ఆస్తుల్లో పెట్టుబడి పెట్టినవారు రోజూ మార్కెట్ ధరలను పరిశీలించాల్సిన అవసరం లేకుండా ప్రశాంతంగా జీవిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. వారు పని చేస్తారు, డబ్బు సంపాదిస్తారు, భూమి లేదా బంగారం కొనుగోలు చేస్తారు, ఆపై ప్రశాంతంగా నిద్రపోతారు. ఈక్విటీ పెట్టుబడిదారుల్లా ప్రతి రోజు ధరల కదలికల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం వారికి లేదని శ్రీవాస్తవ అన్నారు. మార్కెట్‌లో ఇరుక్కుపోయిన పెట్టుబడిదారులకు సహాయంగా.. ఆయన కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు. మార్కెట్లు చివరికి తిరిగి కోలుకుంటాయని, ప్రస్తుతం ఎదురవుతున్న నష్టాలు శాశ్వతం కావని ఆయన స్పష్టం చేశారు. అలాగే, నెమ్మదిగా వృద్ధి చెందుతున్న లేదా బలహీనమైన కంపెనీలను కొంతమంది పెట్టుబడిదారులు నష్టాలతో అమ్మి ఉండవచ్చని చెప్పారు. ఇది నష్టాలను అంగీకరించి ముందుకు సాగడానికి ఒక ముఖ్యమైన పాఠమని ఆయన అభిప్రాయపడ్డారు. బంగారం కొనుగోలులో భారతీయుల తెలివికి జోహార్లు.. టైటాన్ ఎండీ అజయ్ చావ్లా సంచలన వ్యాఖ్యలు.. ఈ దశాబ్దాలుగా నిజమైన పెట్టుబడి అనుభవం లేని వారికి, ఈ మార్కెట్ తిరోగమనం ఒక శిక్షణ వంటిదని ఆయన అన్నారు. మీరు అనుభవజ్ఞుడైన పెట్టుబడిదారుడిగా మారే ప్రయాణంలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. మార్కెట్లు బాగా ఉన్నప్పుడు చెడు వ్యూహాలు కూడా పనిచేసినట్లు అనిపిస్తాయని, కానీ కష్టకాలంలోనే పెట్టుబడిదారులు నిజమైన పాఠాలు నేర్చుకుంటారని ఆయన వ్యాఖ్యానించారు. చివరికి, మార్కెట్‌లో చాలా మంది కథలు అమ్మడానికే ఉన్నారని పెట్టుబడిదారులు గ్రహిస్తారని కూడా ఆయన అన్నారు. మీ డబ్బును మీరు ఎలా నిర్వహించుకుంటారన్న బాధ్యత పూర్తిగా మీదే. రోజుకు 10 గంటలు డబ్బు సంపాదించడానికి కేటాయిస్తే, కనీసం ఒక గంట అయినా ఆ డబ్బును ఎలా నిర్వహించాలో నేర్చుకోవడానికి కేటాయించాలని శ్రీవాస్తవ సూచించారు. ఇదిలా ఉండగా, సోమవారం మార్కెట్లు ప్రారంభంలో మిశ్రమ సంకేతాలు ఇచ్చాయి. నిఫ్టీ 50 ఉదయం 10 గంటల సమయంలో స్వల్పంగా 0.08 శాతం పెరిగి 25,493.3 వద్ద ట్రేడ్ అయింది. అదే సమయంలో బిఎస్ఇ సెన్సెక్స్ 0.07 శాతం లాభంతో 82,685.68 వద్ద కొనసాగింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్ లాభపడగా, ఐటీ, మెటల్, కన్స్యూమర్, ఫార్మా షేర్లలో కొంత మేర కోలిక కనిపించింది. జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వికె విజయకుమార్ మాట్లాడుతూ.. సమీప భవిష్యత్తులో ఐటీ రంగంలో అమ్మకాలు మార్కెట్లపై ఒత్తిడి కొనసాగించే అవకాశముందని చెప్పారు. సంస్థాగత పెట్టుబడిదారులు ఐటీ స్టాక్స్ నుంచి నిష్క్రమించి.. ఆదాయ వృద్ధి స్పష్టంగా కనిపిస్తున్న రంగాల వైపు మళ్లే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# పెట్టుబడిదారులు రెడీగా ఉండండి

**సందడి షురూ.. రూ. 14 వేల కోట్లు లక్ష్యంగా వస్తున్న ఏడు ఐపీఓలు**





భారత స్టాక్ మార్కెట్‌లో మళ్లీ కదలికలు మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి నెలాఖరులోపు ఏడు కంపెనీలు కలిసి దాదాపు రూ.14 వేల కోట్లను ఐపీవోల ద్వారా సమీకరించేందుకు సిద్ధమవుతున్నాయి. మార్కెట్ పరిస్థితులు కొంత మెరుగుపడితే.. ఈ ఐపీవోలు త్వరలోనే ప్రాథమిక మార్కెట్‌లోకి రావచ్చని వర్గాలు చెబుతున్నాయి. పైప్‌లైన్‌లో ఉన్న ఐపీవోలలో ఫ్రాక్టల్ అనలిటిక్స్, ఆయే ఫైనాన్స్, ఇండో, క్లీన్ మాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్, గజా ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్, స్కైవేస్ ఎయిర్ సర్వీసెస్, రేవా డైమండ్ ఉన్నాయి. వీటిలో ఫ్రాక్టల్ అనలిటిక్స్ లిమిటెడ్ ఇప్పటికే తన ఐపీవో షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఫ్రాక్టల్ అనలిటిక్స్ ఐపీవో ఫిబ్రవరి 9న ప్రారంభమై ఫిబ్రవరి 11న ముగుస్తుంది. ఈ ఇష్యూ ద్వారా కొత్తగా దాదాపు రూ.1,023 కోట్లను సమీకరించేందుకు కంపెనీ యోచిస్తోంది. అదే సమయంలో..ఆఫర్-ఫర్-సేల్ భాగం దాదాపు రూ.1,810 కోట్లుగా ఉండే అవకాశం ఉంది. మొత్తం ఇష్యూ పరిమాణాన్ని కంపెనీ గణనీయంగా తగ్గించి, ముందుగా ప్రతిపాదించిన రూ.4,900 కోట్ల నుండి రూ.2,834 కోట్లకు పరిమితం చేసింది. ఈ ఐపీవో కోసం ఒక్కో షేరుకు రూ.857 నుంచి రూ.900 వరకు ధర శ్రేణిని నిర్ణయించారు. ఫ్రాక్టల్ అనలిటిక్స్ అధునాతన డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధస్సు రంగంలో ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న సంస్థ. డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో పెద్ద సంస్థలకు ఇది సేవలందిస్తోంది. ఫ్రాక్టల్ తర్వాత వచ్చే మరో ముఖ్యమైన ఐపీవో ఆయే ఫైనాన్స్ ది. ఈ సంస్థ దాదాపు రూ.1,000 కోట్లను సమీకరించాలనే లక్ష్యంతో మార్కెట్‌లోకి వస్తోంది. ఈ ఇష్యూలో రిటైల్ పెట్టుబడిదారుల వాటా సుమారు 10 శాతంగా ఉండవచ్చని సమాచారం. ఆయే ఫైనాన్స్ ఐపీవో కూడా ఫిబ్రవరి 9 నుంచి ఫిబ్రవరి 11 వరకు కొనసాగుతుంది. ఒక్కో షేరుకు రూ.122-129 ధర శ్రేణిని కంపెనీ నిర్ణయించింది. పైప్‌లైన్‌లో ఉన్న వాటిలో ఇండో వీ×వీ అతిపెద్ద ఐపీవోగా నిలవనుంది. అభివృద్ధికి దగ్గరగా ఉన్న వ్యక్తి ప్రకారం, ఈ ఐపీవో పరిమాణం దాదాపు రూ.5,500 కోట్లుగా ఉండే అవకాశం ఉంది. దీనికితోడు క్లీన్ మాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ తన పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.3,600 కోట్ల వరకు సమీకరించాలనే యోచనలో ఉంది. మిగిలిన మూడు కంపెనీల్లో గజా ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ సుమారు రూ.656 కోట్లను, స్కైవేస్ ఎయిర్ సర్వీసెస్ దాదాపు రూ.650 కోట్లను, అలాగే ాచీ+ూ రేవా డైమండ్ సుమారు రూ.360 కోట్లను ఐపీవోల ద్వారా సమీకరించాలని చూస్తున్నాయని వర్గాలు వెల్లడించాయి. 2025లో రికార్డు స్థాయిలో నిధుల సేకరణ జరిగిన తర్వాత.. 2026లో ప్రాథమిక మార్కెట్ కొంత మందగించిన పరిస్థితి కనిపిస్తోంది. వాణిజ్య సంబంధిత అనిశ్చితులు, ఈక్విటీ మార్కెట్లలో అస్థిరత కారణంగా ఇటీవలి వారాల్లో ఐపీవో కార్యకలాపాలు బాగా తగ్గిపోయాయి. జనవరిలో ఇప్పటివరకు కేవలం మూడు కంపెనీలు మాత్రమే పబ్లిక్ ఇష్యూలను ప్రారంభించాయి. మనీకంట్రోల్ ట్రాక్ చేసిన డేటా ప్రకారం.. ఈ ఏడాది ఇప్పటివరకు భారత్ కోకింగ్ కోల్, అమాగి మీడియా ల్యాబ్స్, షాడోఫ్యాక్స్ టెక్నాలజీస్ మాత్రమే ఐపీవోలు ప్రారంభించి, సమిష్టిగా దాదాపు రూ.4,765 కోట్లను సమీకరించాయి. మార్కెట్‌లో వాణిజ్య అనిశ్చితులు తగ్గితే, పెట్టుబడిదారుల రిస్క్ ఆకలి తిరిగి పెరిగి, రాబోయే రోజుల్లో ప్రాథమిక మార్కెట్‌కు మళ్లీ ఊపు వచ్చే అవకాశముందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు. మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ముఖేష్ అంబానీ ప్రకారం, జియో ఏఐ సేవలను ప్రతి పౌరుడికి తక్కువ ధరకే అందించాలనుకోవడంలో ప్రధాన లక్ష్యం ఏమిటి?

**విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం , దీప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం**

**జవిద్యారంగాన్ని ప్రోత్సహించడం, డిజిటల్ విభజనను తొలగించడం**




భారతదేశ ఏఐ సామర్థ్యాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్, జియో సంస్థలు ఒక భారీ ప్రణాళికను ప్రకటించాయి. రాబోయే ఏడు సంవత్సరాలలో సుమారు రూ. 10 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు అంబానీ వెల్లడించారు. ఇది కేవలం వ్యాపార పరమైన నిర్ణయం మాత్రమే కాదని, దేశ నిర్మాణం కోసం కేటాయించిన మూలధనమని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా ఎంతో కాలం నిలకడగా ఉండే విలువలను సృష్టించడమే ఈ పెట్టుబడి అసలు ఉద్దేశం. గతంలో డేటా ధరలను గణనీయంగా తగ్గించి ఇంటర్నెట్‌ను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చిన విధంగానే, ఇప్పుడు 'మేధస్సు' (×త్వశ్రీశ్రీఅస్త్రవఅషెవ) ఖర్చును కూడా తగ్గించాలని జియో లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం కంప్యూటింగ్ శక్తి కొరత, అధిక ధరలు ఏఐ వృద్ధికి అడ్డంకిగా మారాయని అంబానీ గుర్తించారు. ఇతర దేశాల నుండి మేధస్సును అద్దెకు తెచ్చుకోకుండా, మన సొంత శక్తితోనే ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. తక్కువ ధరకే ఏఐ సేవలను ప్రతి పౌరుడికి చేరవేయడం ద్వారా డిజిటల్ విభజనను తొలగించవచ్చని భావిస్తున్నారు. జియో ప్రయాణాన్ని వివరిస్తూ, గతంలో భారతదేశాన్ని ఇంటర్నెట్ యుగానికి అనుసంధానించామని, ఇప్పుడు 'ఇంటెలిజెన్స్ యుగం'తో కలుపుతామని అంబానీ హామీ ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగం, ప్రభుత్వ సేవలు, సామాజిక అభివృద్ధిలో ఏఐ ఒక అంతర్భాగం కాబోతోంది. ఇది సాధారణ ప్రజల జీవితాలను సులభతరం చేయడమే కాకుండా, పరిపాలనలో పారదర్శకతను పెంచుతుంది.

**అతి భారీగా తగ్గనున్న బంగారం ధరలు..**

ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయనే ఆందోళనలపై ఆయన స్పష్టత ఇచ్చారు. ఈ సాంకేతికత పాత ఉద్యోగాలను తొలగించడం కంటే, కొత్త రకమైన నైపుణ్యం కలిగిన ఉద్యోగాలను ఎక్కువగా సృష్టిస్తుందని చెప్పారు. ఇప్పటికే విద్యారంగంలో 'జియో శిక్షక్' వంటి కార్యక్రమాల ద్వారా ఏఐ ఆధారిత బోధన సహాయకులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇటువంటి ఆవిష్కరణలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎంతో మేలు చేస్తాయి.

# ఏఐ రంగంలో రిలయన్స్ రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి

**అంబానీ సంచలన ప్రకటన**




న్యూఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ఇండియా 2026' వేదికగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ కీలక ప్రసంగం చేశారు. రంగంలో రాబోయే ఏడు సంవత్సరాలలో సుమారు రూ. 10 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు అంబానీ వెల్లడించారు. న్యూఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ఇండియా 2026' వేదికగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ కీలక ప్రసంగం చేశారు. దేశంలోని కృత్రిమ మేధస్సు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాత్రను ఆయన కొనియాడారు. ప్రధానిని ఒక మార్గదర్శిగా, ఒక గొప్ప తత్వవేత్తగా ఆయన వర్ణించారు. భారతదేశ సాంకేతిక విప్లవానికి ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కృత్రిమ మేధస్సు అనేది కేవలం ఒక సాధారణ సాంకేతికత కాదని అంబానీ స్పష్టం చేశారు. దీనిని ఆయన మహాభారతంలోని 'అక్షయ పాత్ర'తో పోల్చారు. ఆ పురాణ పాత్ర ఎలాగైతే అంతులేని ఆహారాన్ని అందించిందో, ఈ ఏఐ కూడా సమాజానికి అపరిమితమైన విలువలు, అవకాశాలు అందిస్తుందని ఆయన బలంగా నమ్ముతున్నారు. మానవుల మాదిరిగానే ఆలోచించడం, మాట్లాడటం, విశ్లేషించడం వంటి పనులు చేయగల ఈ వ్యవస్థలు భవిష్యత్తులో ప్రతి రంగాన్ని మార్చివేస్తాయని వివరించారు.

# ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఒకప్పటి హీరోయిన్ కూతురు

దక్షిణాది వెండితెరపై ఒకప్పుడు ఓ వెలుగు వెలిగి ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్న సీనియర్ నటి ఖుష్బూ వారసురాలు అవంతిక సుందర్ హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వనుంది. 'ఆరంభం' అనే మలయాళ చిత్రంతో తన సినీ ప్రయాణాన్ని స్టార్ట్ చేస్తుంది ఈ బ్యూటీ. సుజేష్ అన్నీ ఈపెన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో ఆమె 'ఆరతి' అనే పాత్రలో కనిపించనుంది. ఇక ఖుష్బూ కూడా మలయాళ సినిమాతోనే తన సినీ ప్రయాణాన్ని స్టార్ట్ చెయ్యగా.. కూతురు అవంతిక సుందర్ కూడా మంచి విజయాన్ని అందుకుని హీరోయిన్‌గా ఎదగాలని ఆశిస్తున్నారు అభిమానులు. కాగా.. 'ఆరంభం' చిత్రంలో సరిత, ఇంద్రన్స్, విజయరాఘవన్ వంటి దిగ్గజ నటీనటులు కూడా నటిస్తుండటంతో అవంతికకు ఇదొక మంచి ఆఫర్‌గా చెబుతున్నారు నెటిజన్లు.



# క్లైమాక్స్‌కి ఖచ్చితంగా కన్నీళ్లు వస్తాయి

అజయ్ దిషన్, ధనుషా హీరో హీరోయిన్స్‌గా.. సునీల్, లక్ష్మి మంచు కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'బుకీ'. గణేష్ చంద్ర దర్శకత్వంలో రూపొందిన ఈ యూత్‌ఫుల్ ఎంటర్టైనర్ ఇప్పటికే తమిల్‌లో విడుదలై బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌ని అందుకుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించగా మూవీ ప్రజెంటర్, మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ.. 'ఈ వేడుకకు మంచు లక్ష్మి రావడం చాలా ఆనందంగా ఉంది. వారితో కలిసి మరిన్ని చిత్రాలు చేయాలని కోరుకుంటున్నాను. గణేష్ అద్భుతమైన డిఓపీ, దర్శకుడు. ఈ సినిమా మ్యాసీవ్ హైబడ్జెట్ మూవీలా కనిపించదానికి కారణం కూడా తన విజన్. ఈ సినిమా తర్వాత కచ్చితంగా మీరందరూ ఆయన్ని సపోర్ట్ చేస్తారు. బుకీ కూడా తన నటనతో మీ అందరినీ అలరిస్తుంది. తెలుగు ఆడియన్స్ ఒక మంచి టాలెంట్‌ని సపోర్ట్ చేస్తారు. తనని కూడా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా క్లైమాక్స్ చూస్తున్నప్పుడు ఖచ్చితంగా కన్నీళ్లు వస్తాయి. అంతా రిలేట్ చేసుకునేలా ఉంటుంది. చాలా మంచి సినిమా. ఫిబ్రవరి 20న థియేటర్స్‌లో చూసి తప్పకుండా మీరందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను' అన్నారు. యాక్ట్రెస్ మంచు లక్ష్మి మాట్లాడుతూ.. 'గత శుక్రవారం ఈ సినిమా తమిళ్లో రిలీజ్ అయ్యి అద్భుతమైన రెస్పాన్స్‌ని అందుకుంది. ఇది యూనివర్సల్‌గా కరెక్ట్ అయ్యే సినిమా అజయ్ ధనుషా ఇలా మంచి టీం తో కలిసి చేసిన సినిమా ఇది. విజయ్ ఒక సినిమాకి మ్యూజిక్ ఇస్తున్నారంటే ఆ కంటెంట్ అద్భుతంగా ఉంటుంది. డైరెక్టర్ గణేష్‌కి చాలా మంచి ఫ్యూచర్ ఉంటుంది. ఈ సినిమాలో చాలా ఆసక్తికరమైన క్యారెక్టర్ చేశాను. ఇందులో క్యారెక్టర్ ఎక్స్‌ప్రెషన్స్ చాలా గమ్మత్తుగా ఉంటాయి. ఈ సినిమా తమిళ్లో అద్భుతమైన పేరు సంపాదించుకుంది. ఇది యూత్ ఫుల్ సినిమా. తెలుగులో కూడా సినిమా మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నాను' అన్నారు.



# చూసే వాళ్లకు చిన్నది కావచ్చు

ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే మంచి క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్స్‌లో మలయాళ తార మమితాబైజు ఒకరు. 'ప్రేమలు'తో ఒక్కసారిగా ఫేమస్ అయిన మమితా.. ప్రస్తుతం కోలీవుడ్, టాలీవుడ్, మాలీవుడ్‌లో ఆఫర్లు అందుకుంటోంది. ఇందులో భాగంగానే ప్రజెంట్ కోలీవుడ్ స్టార్ సూర్యతో ఓ సినిమా చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని సూర్యపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. 'సూర్య, నేను 'సూర్య46' షూటింగ్‌లో చాలా సరదాగా గడిపాం. సూర్య సార్ ఎప్పుడూ స్పెషల్ కాఫీ తాగుతుంటారు. అది చాలా చాలా బాగుంటుంది. నేను ఆయన అసిస్టెంట్లను ఏ కాఫీ తాగుతున్నారో అడిగేదాన్ని. ఒకసారి నేను అడిగడం చూసిన సూర్య షూటింగ్ పూర్తయ్యే వరకు ప్రతిరోజూ ఆ కాఫీ నేను కూడా తాగేలా చూసుకున్నారు. ఇది చిన్న విషయమే కావచ్చు కానీ నాకు చాలా పెద్ద విషయం' అని తెలిపింది. కాగా.. సూర్య, మమితా జంటగా నటిస్తున్న చిత్రం 'సూర్య46'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రాబోతున్న ఒక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు జి.వి. ప్రకాష్ సంగీతం అందిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. 2026 జూలైలో రిలీజ్‌కు సిద్ధం అవుతున్నది.



The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.in epaper.vaarthasandhya.in. Cell : 73961 22101 , 99517 51662.